

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper




సంకలనం : తెలుగుదేశం పార్టీ | 8 నవంబరు 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 258


## చేతివాటంలో మేటి...

# ఖతర్నాక్ కారుమూరి!




- రైస్ మిల్లు వర్కర్ నుంచి పరిశ్రమనే శాసించేస్థాయి వరకు!
- ఇసుక నుంచి టిడిఆర్ బాండ్ల దాకా అన్నింటా దోపిడీ పర్వమే!
- తణుకు నియోజకవర్గంలో మండలానికో వైసిపి బ్రోకర్‌తో కలెక్షన్లు
- అడ్డగోలు సంపాదనతో పొరుగు రాష్ట్రాల్లోనూ వందల కోట్ల ఆస్తులు

4



9

జనం పాలిట

## యముడు జగన్ రెడ్డి!

- టిడిపి యువనేత నారా లోకేష్



7

పేదవాడి బియ్యాన్ని కూడా వదలని

## దౌర్భాగ్యపు ప్రభుత్వం

- టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



8

దృష్టిని మరల్చేందుకే

## ప్రాంతాల మధ్య చిచ్చు

- టీడీపీ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్

పోలీసుల నిర్లక్ష్యం వల్లే..

# చంద్రబాబుపై వైసిపి మూకల దాడి!



5

ISB 20 YEARS

ఐఎస్ బి

## ద్విశాబ్ది ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా చంద్రన్న!

ఆహ్వానించిన ప్రతినిధి బృందం



6

# మహాపురుషుడి మైలురాళ్లు



## కృష్ణార్జునులు

తెలుగు చలన చిత్ర చరిత్రలో అత్యధిక మల్టీ-స్టారర్ సినిమాలలో నటించి వాటిలో అత్యధిక సినిమాలు 100 రోజులు ఆడిన ఘనత ఒక్క ఎన్.టి.ఆర్ & ఏ.ఎన్.ఆర్ లకే సాధ్యం వారిద్దరూ కలసి నటించిన 14 సినిమాలలో 9 సినిమాలు 100 రోజులు పైబడి ఆడినవి.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### తిరుపతిలో ఐఐటీ

దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 548.11 ఎకరాలలో 2015లో నెలకొల్పారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




కళ కళ కోసమే కాదు,
మానవసమాజ సంస్కృతీ వికాసానికి
అంకితమైన పరమార్థ కృషి.
భావితరాల కళాస్రవంతి ఉద్దీపనకు
వెలుగుబాట చూపే జీవనాడి .
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : పేద, మైనారిటీ యువతకు ఉచిత విద్య
123
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
మూడున్నరేళ్లలో ఎక్కడా
అమలు చేయకుండా
మోసం చేశారు.
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# చేతివాటంలో మేటి... ఖతర్నాక్ కారుమూరి!

- రైస్ మిల్లు వర్కర్ నుంచి పరిశ్రమనే శాసించేస్థాయి వరకు!
- ఇసుక నుంచి టిడిఆర్ బాండ్ల దాకా అన్నింటా దోపిడీ పర్వమే!
- తణుకు నియోజకవర్గంలో మండలానికో వైసిపి బ్రోకర్‌తో కలెక్షన్లు
- అడ్డగోలు సంపాదనతో పొరుగు రాష్ట్రాల్లోనూ వందల కోట్ల ఆస్తులు
- ఎందెందు వెదికినా అందందే కారుమూరి అక్రమాలు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ఒక రైస్ మిల్ వర్కర్‌గా జీవితాన్ని ప్రారంభించి ఏకంగా ఒక రాష్ట్రంలో రైస్‌మిల్లింగ్ పరిశ్రమనే శాసించేస్థాయికి చేరడమంటే మామూలు విషయం కాదు. ఎవరో మహానుభావుడు జీవితంలో కష్టపడి ఉన్నతశిఖరాలకు చేరుకున్నారని మీరు అనుకుంటే మాత్రం తప్పులో కాలేసినట్లే. డబ్బు సంపాదించేందుకు అడ్డదారులను అవపోసనపట్టి అందుకు రాజకీయాన్ని పెట్టుబడిగా మార్చుకొన్నారు ఆనేత. అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్లు ఏవిధంగా దోచేయొచ్చనే విషయంలో యావత్ ప్రపంచంలో కేస్‌స్టడీగా నిలిచిన జగన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని దోపిడీ పర్వాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి, తణుకు ఎమ్మెల్యే కారుమూరి నాగేశ్వరరావు. నియోజకవర్గంలో మట్టి, ఇసుక నుంచి టిడిఆర్ బాండ్ల కుంభకోణం వరకు 40నెలల్లో 1400కోట్లరూపాయలకు దోచుకొని చరిత్ర సృష్టించారాయన. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సిద్ధాంతాన్ని నమ్మిన మంత్రి కారుమూరి... భూములు, మద్యం,ఇసుక, బియ్యం.. ఇలా దేన్నీ వదలకుండా దోపిడీ అడ్డగోలు దోపిడీపర్వాన్ని కొనసాగించారు. తణుకు నియోజకవర్గంలో కారుమూరి ఆగడాలకు,దోపిడీలకు,దౌర్జన్యాలకు అడ్డూ అదుపూలేకుండా పోయింది. ప్రభుత్వ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆస్తులను సైతం చేజిక్కించుకుంటున్నారు. వైసిపిలోనే గతమంత్రివర్గంలో పనిచేసిన ఒక బడానేత వద్ద పూర్వాశ్రమంలో వర్కర్‌గా పనిచేసిన కారుమూరి అనుభవానికి అధికారం తోడైంది. ఇంకేముంది నియోజకవర్గంలోనే కాదు, రాష్ట్రం మొత్తం రైస్ మిల్లర్లను సిండికేట్‌గా మార్చి రైతులను అడ్డంగా దోచుకుంటున్నారు. మరోవైపు రేషన్ బియ్యాన్ని అక్రమంగా మిల్లులకు తరలించి అక్కడి నుంచి పాలిష్ చేయించి ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు తరలిస్తూ 7వేలకోట్ల బియ్యం కుంభకోణంలో కారుమూరి కీలకపాత్ర పోషిస్తున్నాడు.

## టిడిఆర్ బాండ్ల కుంభకోణం

ఉభయ తెలుగురాష్ట్రాల్లో కనీవినీ ఎరుగని విధంగా టిడిఆర్ బాండ్ల పేరుతో భారీకుంభకోణానికి కారుమూరి తెరలేపారు. ఒక తణుకు మున్సిపాలిటీలో సుమారు 700 కోట్లరూపాయల మేర టిడిఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందంటే కారుమూరి చేతివాటం ఎంత చాకచక్యంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయంపై జగన్ రెడ్డి ప్రభుత్వం విచారణకు కూడా ఆదేశించింది. ఈయన చేసిన పాపానికి తణుకులో ఒక మున్సిపల్ కమిషనర్ సైతం బలయ్యాడు.

## బ్రోకర్లతో కారుమూరి దోపిడీ పర్వం

తన చేతికి మట్టి అంటకుండా మండలానికొక వైసిపినేతను బ్రోకర్‌గానియమించుకున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు యథేచ్ఛగా దోచుకుంటున్నారు.

1. పోలేపల్లి వెంకట ప్రసాద్: ఇతన్ని పీబీఆర్ అంటారు. తెలంగాణలో కారుమూరికి ఉన్న ఆస్తులు, పరిశ్రమలు మొత్తం ఈయనే పర్యవేక్షిస్తూ ఉంటారు.
2. బోడపాటి నరేంద్ర: సెటిల్‌మెంట్లు, భూదందాలు, బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేసి అప్పజెప్పే బాధ్యత.
3. శ్రీమన్నారాయణ:కారుమూరి నాగేశ్వరరావుకు పీఏగా చెలామణి అవుతూ ప్రతి దందాను ఇతనే మొదలుపెడతాడు. మంత్రి దగ్గరకు ఎవరు వచ్చినా ధర నిర్ణయించేది, వసూలు చేసేది ఇతనే.
4. మల్లిరెడ్డి నాగార్జున: ఇసుక నుంచి డబ్బులు వసూలు చేసే బాధ్యత ఇతనిదే. తణుకులోని ఇసుక లారీ వచ్చిందంటే రూ. 5వేల నుంచి రూ. 10వేలు వసూలు చేస్తారు.
5. కావలవరపు రాజ్‌కోటి: కారుమూరి నాగేశ్వరరావుకు డ్రైవర్‌గా, వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తూ పోలీసుల దగ్గర,కాంట్రాక్టరు దగ్గర డబ్బులు వసూలు చేసే బాధ్యత.
6. వల్ల సందీప్: ఇతను మంత్రి యొక్క బ్లాక్ మనీ మొత్తం కంపెనీలలో పెట్టడం, మనీలాండరింగ్ లావాదేవీలు నిర్వహిస్తూ ఉంటారు.

## ఇసుకనుంచి సున్నపురాయి వరకు...!

అడ్డగోలు దోపిడీకి ఇసుక నుంచి మట్టి, సున్నం వరకు దేనిని కారుమూరి వదల్లేదు. ఇసుక దందాలో మాత్రం మిగతా మంత్రుల కంటే ముందున్నాడు. నియోజకవర్గంలోని పెండ్యాల,కూసన్నమర్రు ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి రోజుకు వేలాది లారీలను అక్రమంగా తరలిస్తూ వందల కోట్లు ఆర్జించారు. కరోనా సమయంలో ఇసుక లెక్కల్లో తేడాలొస్తే... పందికొక్కులు తినడం వల్లే ఇసుక మాయమైందంటూ కొత్త సందేశమిచ్చారు.

ద్వారకా తిరుమల వద్ద 10 ఎకరాల పైన సున్నపురాయి గనులను ఆక్రమించుకుని నెలకు రూ. 2కోట్లు చొప్పున ఆర్జిస్తున్నారు. ఒక్క గోపాలపురంలోనే 3 చోట్ల మైనింగ్ నిర్వహిస్తూ రూ. 10 కోట్ల మేర నెలకు వసూలు చేసి బెంగుళూరుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పంపిస్తున్నారు.

## భూబకాసురుడు కారుమూరి

తణుకు నియోజకవర్గంలో ఖాళీ జాగా కనిపించిందంటే సాయంత్రంకల్లా మంత్రి అనుచరులు వాలిపోతారు. మూడున్నరేళ్లలో 1000ఎకరాలకు పైగా భూములను అన్యాక్రాంతం చేశారు. తణుకు నియోజకవర్గంలో రైతు ప్రయోజనాల కోసం పూర్వీకులు తవ్వించిన చెరువును సైతం మింగేశా రు.అత్తిలిలో 30ఎకరాలు, తణుకులో 12ఎకరాలు, ఇరగవరంలో 38ఎకరాలు మొత్తం 150ఎకరాలు.. మూడున్నరేళ్లలో అన్యాక్రాంతం చేశారు. ఇవేకా కుండా జి.చోడవరంలో 30ఎకరాలు నాగేశ్వరరావు పేరు మీద, 28 ఎకరాలు ఆయన సతీమణి పేరుమీద, కుమారుడి సునీల్ పేరు మీద 18ఎకరాలు ఉన్నాయి. నిజాం పార్కులోని సర్వే నెం. 11/3లో 10ఎకరాలు, ప్రకాశం జిల్లాలోని చీరాలలో 8 ఎకరాలు వీళ్ల పేరు మీద ఉన్నాయి. రాజమండ్రి విమానాశ్రయం సమీపంలోని బూరుగుపూడి వద్ద 12ఎకరాల భూమిని అధికారంలోకి రాగానే కుటుంబసభ్యుల పేరు మీద రాయించుకు న్నారు. రాజమండ్రి బస్టాండ్ సమీపంలో 2కమర్షియల్ అపార్ట్‌మెంట్లు కూడా కొనుగోలు చేశారు. తణుకు పట్టణంలో రంగారావు అనే పెద్దమనిషికి చెందిన 3వేల గజాలను అక్రమంగా చేజిక్కించుకున్నారు. ఈస్థలాన్ని కొనుగోలు చేసిన వారిని బెదిరించి లాక్కున్నారు. ఇలాంటి భూదందాలు మూడేళ్లలో 20కి పైగా జరిగాయి.

## తెలంగాణాలో ఆస్తులు

ఒకప్పుడు హైదరాబాద్‌వస్తే రూ. 100రూమ్‌లో అద్దెకుండే కారుమూరి నాగేశ్వరరావు నేడు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో వందల కోట్లతో పరిశ్రమలు పెట్టేస్థాయికి ఎదిగారు. షాద్‌నగర్ సమీపంలో స్టీల్ పరిశ్రమ పెట్టారు. దీనికోసం రూ. 70 కోట్లు వెచ్చించినట్లు సమాచారం. శంషాబాద్ దగ్గరమరో రూ. 80 కోట్లతో ఇంకో స్టీల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్-పూణె రోడ్డులో అంటే పటాన్‌చెరువుకు 40 కి.మీ. దూరంలో 160ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు రూ. 33 కోట్లు అడ్వాన్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఇవికాకుండా హైదరాబాద్ నగరం నడిబొడ్డున 6నివాస స్థలాలతోపాటు 2 విల్లాలను కొనుగోలు చేశారు.

## బెంగుళూరులోనూ భూములు

తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా బెంగుళూరులో కూడా పెద్ద ఎత్తున భూములు, విల్లాలు కొనుగోలు చేశారు. బెంగుళూరులో కూతురి పేరుతో 10 ఎకరాలు, అల్లుడి పేరుతో 8ఎకరాలు, 3విల్లాలు, 1 కమర్షియల్ కాంప్లెక్స్ ఉన్నట్లు సమాచారం. పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి బెంగుళూరుకు నెలకో సూట్‌కేసు పంపించడం ఠంచనుగా జరుగుతోంది. అల్లుడు దిలీప్‌కుమార్ అంటే మంత్రి కారుమూరికి ఆరో ప్రాణం. అతన్నిపార్టీ మార్చి మరీ ఎమ్మెల్యే చేసేందుకు చేయని ప్రయత్నం లేదు. కర్నాటక నుంచి ఎవరొచ్చినా ఖాళీగా తిరిగే అల్లుడి గురించే గొప్పలు చెబుతూ ఉంటారు. అతని కోసమే పెద్దఎత్తున బెంగుళూరులో ఆస్తులు కూడబెడుతున్నారని సమాచారం. ఇలా కారుమూరి అవినీతి చరిత్ర చెప్పుకుంటూపోతే ఓ మహా గ్రంథమవుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు... కారుమూరి వంటి అక్రమార్కులకు ఏ శిక్షవేయాలని విజ్ఞులు, చైతన్యవంతులై తణుకుప్రజలే నిర్ణయించుకోవాలని చైతన్యరథం విజ్ఞప్తిచేస్తోంది.




# చంద్రబాబుపై వైసిపి మూకల దాడి!

## గవర్నర్‌ను కలిసిన టిడిపి ప్రతినిధి బృందం

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 7: నందిగామలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రచార రథంపై వైసిపి మూకలు రాళ్లు రువ్వడంపై టిడిపి ప్రతినిధి బృందం సోమవారం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో భేటీ అయింది. చంద్రబాబు ప్రచార రథంపై దాడి ఘటనకు సంబంధించిన వివరాలు, పలు ఆధారాలతో టిడిపి నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఇప్పటికే నందిగామ పీఎస్‌లో ఫిర్యాదు చేసిన చంద్రబాబు సీఎస్‌వో మధు, మాజీ ఎమ్మెల్యే సౌమ్య ఫిర్యాదు చేశారని తెలిపారు. పలువురు అనుమానితుల ఫొటోలతో సహముఖ్యమైన సాక్ష్యా ధారాలతో టీడీపీ నేతల ఫిర్యాదు గవర్నర్‌కు అందించారు.

**రక్తగాయాలైతే 324 సెక్షన్ పెడతారా: వర్ల రామయ్య**

గవర్నర్‌ను కలసిన అనంతరం రాజ్‌భవన్ వెలుపల టిడిపిపొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ... పోలీసుల నిర్లక్ష్యం వల్లే వైసిపి మూకలు చంద్రబాబుపై దాడికి యత్నించాయని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బందికి గాయమై రక్తం కారుతుంటే పోలీసులు 324సెక్షన్ కింద కేసుపెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విశాఖలో మంత్రి కారుకు దెబ్బతగిలితే హత్యాయత్నం కేసుపెట్టారు. నందిగామలో ప్రతిపక్షనేత సిఎస్ఓకు రక్తం కారినాబెయిలబుల్ సెక్షన్‌పెట్టడం దుర్మార్గంకాదా అని ప్రశ్నించారు.ఘటనపై గవర్నర్ కూడా విచారం వ్యక్తం చేశారని,ముద్దాయిలకు సాయం చేయాలనే పోలీసులు ప్రయత్నిస్తున్నారని వర్ల రామయ్య ఆరోపించారు.



**అసాంఘిక శక్తులను పోలీసులే ప్రోత్సహించారు: బోండా ఉమ**

అసాంఘిక శక్తులు, రౌడీషీటర్లను దగ్గరుండి పోలీసులే ప్రోత్సహించారని మరో టిడిపి సీనియర్ నేత బోండా ఉమా ఆరోపించారు.మాజీ సీఎంపై దాడి జరిగితే ఫైన్ విధించి బెయిల్‌పై బయటికి వచ్చే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. పోలీసులు నమోదు చేసిన కేసులపై గవర్నర్ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపు కోసం పోలీసులను అడ్డు పెట్టుకుంటున్న తీరుపై ఫిర్యాదు చేశామని చెప్పారు. వైసీపీ రాజకీయ కక్షలకు పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటోందని అన్నారు.ప్రతిపక్ష నేతపై దాడి జరిగితే పెట్టీకేసుపెట్టారు. పోలీసు వ్యవస్థను ఇంతగా దుర్వినియోగంచేసే ప్రభుత్వాలను ఎప్పుడూ చూడలే దని అన్నారు. డీజీపీతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని గవర్నర్ చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. గవర్నర్ కలిసిన వారిలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్,ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, విజయవాడ పార్లమెంటు అధ్యక్షుడు నెట్టెం రఘు రామ్, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, తంగిరాల సౌమ్య తదితరులు ఉన్నారు.

## ఆ కంకరతోనే మీ ప్రభుత్వానికి సమాధి

### టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 7: శ్రీకాకుళం జిల్లా హరిపురంలో మహిళలపై ట్రాక్టర్‌తో గ్రావెల్ పోసిన ఘటనను ఖండించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఆడబిడ్డలపై ఇంత దారుణమా? అహంకారంతో విర్రవీగుతున్న మీ ప్రభుత్వ సమాధికి వాడబోయేది కూడా ఈ కంకరే.. గుర్తుంచు కోండి... మహిళలపై మట్టేసిన మీరే మట్టి కొట్టుకు పోవడం ఖాయమని అన్నారు.



**ఇప్పటంలో కాదు మల్లాయపాలెంలో రోడ్డ వేయండి**

ఇప్పటంలో కాదు ముందు గుడివాడ మండలం మల్లాయపాలెంలో రోడ్డు వేయాలని జగన్ ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. మల్లాయపాలెం వద్ద ట్రాక్టర్ కూడా వెళ్లలేని దారుణ రోడ్డు ఫోటోను ఆయన ట్విట్టర్‌లో జత చేశారు. రోడ్డు లేక స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మీడియాలో వచ్చిన కథనాన్ని ఆయన ట్వీట్ చేశారు.

## జగన్ రెడ్డి బాటలోనే జె-గ్యాంగ్

### యువనేత నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం), నవంబర్ 7: ఆవు చేలో మేస్తే, దూడ గట్టున మేస్తుందా అని టిడిపి యువనేత నారా లోకేష్ వైసిపి నేతలను ద్దేశించి వ్యాఖ్యా నించారు. వైసీపీ అధినేత జగన్‌రెడ్డి బాబాయ్‌ని చంపిస్తే.. వైసీపీ నేతలు పట్టపగలు నడివీధిలో మహిళల్ని సజీవ సమాధిచేసే ప్రయత్నాలు చేశారు. శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, హరిపురంలో తమ ఇంటి స్థలం కబ్జా కాకుండా కొర్ర దాలమ్మ, మజ్జి సావిత్రి అడ్డు పడ్డారు. వైసీపీ నేతలైన కొర్ర రామారావు, ఆనందరావు, ప్రకాష్‌రావులు ట్రాక్టర్ గ్రావెల్‌ని మహిళలపై వేయించి చంపాలని చూడటం దారుణం. తమని కాపాడాలని మహిళలు రోదిస్తుంటే..చావండి అంటూ పైశాచికత్వం ప్రదర్శించడం జగన్‌రెడ్డి జంగిల్‌రాజ్‌కి నిదర్శనం. దాయాదులైన మహిళల పట్ల పశువుల కంటే ఘోరంగా ప్రవర్తించిన వైసీపీ నేతలు పశువుల మంత్రి అనుచరులు కావడంతో పోలీసులు ఈ దాష్టీకంపై స్పందించడంలేదని లోకేష్ పేర్కొన్నారు.

# ఐఎస్ బి ద్విశాబ్ది ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా చంద్రన్న!





## ఆహ్వానించిన ప్రతినిధి బృందం

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 7: హైదరాబాద్ ఐఎస్ బి 20ఏళ్ల ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఐఎస్ బి సాదరంగా ఆహ్వానించింది. హైదరాబాద్ సోమవారం చంద్రబాబు నాయుడును కలిసిన ఐఎస్ బి ప్రతినిధి బృందం ఈ మేరకు ఆయనకు ఆహ్వానాన్ని అందజేసింది. 2022 డిసెంబర్ 16న జరిగే ముగింపు ఉత్సవాలకు హాజరు కావాలని ఐఎస్ బి ప్రతినిధులు చంద్రబాబును కోరారు. ఐఎస్ బి డీన్ ప్రొఫెసర్ పి.మదన్ చంద్రబాబును కలిశారు. దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు 20ఏళ్ల క్రితం స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఒక ప్రతిష్టాత్మక బిజినెస స్కూల్ స్థాపించాలని నిర్ణయించారు. మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక వంటి ప్రముఖ రాష్ట్రాలు పోటీ పడినప్పటికీ చంద్రబాబునాయుడు చొరవ, చాకచక్యంతో ఆ సంస్థను హైదరాబాద్ రప్పించారు. రాజకీయ స్వార్థంతో పాలకులు చంద్రబాబునాయుడు గొప్పతనాన్ని మరుగునపెట్టినా ఆయన చేతులమీదుగా పురుడుపోసుకున్న ఐఎస్ బి మాత్రం చంద్రన్న సేవలను మర్చిపోలేదు. ఆ ప్రతిష్టాత్మక సంస్థని స్థాపించి ఇరవై సంవత్సరాలు అయిన సందర్భంగా ముగింపు ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని సగౌరవంగా ఆహ్వానం పలికింది. దేశంలో వేలాది మంది యువ పారిశ్రామిక వేత్తలను, అత్యుత్తమ ఎంటర్ ప్రెన్యూర్లను తయారుచేసిన ఐఎస్ బి భవిష్యత్ విజయాలను ఆనాడే గుర్తించి, రాష్ట్రానికి తెచ్చిన దార్శనికుడు చంద్రబాబునాయుడు. ఒక క్రిమినల్ పాలకుడైతే ఆ రాష్ట్రం ఎలా తగలబడి పోతుందో నేడు రాష్ట్రంలో నెలకొన్న విధ్వంసక పాలన ఉదాహరణ అయితే... ఒక ముందుచూపు గల నాయకుడు పాలకుడైతే ఆయన చేసిన పనులు ఏవిధంగా చరిత్రలో నిలిచిపోతాయో ఐఎస్ బి వంటి ప్రఖ్యాత సంస్థలే నిలువెత్తు నిదర్శనం. హ్యాట్సాఫ్ చంద్రన్నా...!

వైస్ చాన్సలర్ ప్రసాదరెడ్డి నేతృత్వంలో...

# ఆంధ్రా యూనివర్సిటీలో ప్రకృతి విధ్వంసం



### కలెక్టర్‌కు టిఎన్ఎస్ఎఫ్ నేతల వినతిపత్రం

విశాఖపట్నం(చైతన్యరథం), నవంబర్ 7: ఆంధ్రా యూనివర్సిటీలో ఉపకులపతి ఆచార్య పీవీ జిడి ప్రసాద్‌రెడ్డి చేస్తున్న ప్రకృతి విధ్వంసంపై చర్యలు తీసుకోవాల్సిందిగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి ప్రణవ్‌గోపాల్,తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యదర్శి ఆరేటి మహేష్ సోమవారం నాడు  కలెక్టర్‌కు విజ్ఞప్తిచేశారు. ఈమేరకు వారు ఒక వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో ప్రధానమంత్రి పర్యటనపేరు చెప్పి ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రకృతిని విధ్వంసం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న మడ అడవులు, ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న అనేక రకాల వృక్షరాశులు చిన్నచిన్న రిజర్వాయర్లు అన్నింటినీ అసాంఘిక కార్యకలాపాల సాకుతో పూర్తిగా ధ్వంసం చేశారు. ఆంధ్ర యూనివర్సిటీ అధికారులు పర్యావరణ, ఫారెస్ట్ చట్టాలను, వాల్టా చట్టాలను ఉల్లంఘించి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా వందలాది రకాల వృక్షాలను నాశనం చేయడం వలన భవిష్యత్తులో భారీవర్షాలుకురిస్తే లోతట్టు ప్రాంతాలైన పీతలవానిపాలెం,శివాజీపాలెం,బలరాం నగర్, మద్దిలపాలెం, తారా మసీదు తదితర ప్రాంతాలు ముంపునకు గురి అయ్యే ప్రమాదం ఉంది. అంతేగాక ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న హాస్టల్స్‌కూడా జలమయం అవుతాయి. గౌరవ సుప్రీం కోర్టు ఉత్తర్వుల అనుసరించి సహజసిద్ధంగా ఏర్పాటైన జలాశయాలు,రిజర్వాయర్లను చదునుచేయడం ద్వారా భవిష్యత్తులో భూమిలో నీటి నిల్వలు లేక ఈ పరిసర ప్రాంతాలలో ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కోవడమేగాక కరువు పరిస్థితులను ఎదుర్కొన వలసి వస్తుంది. విశాఖపట్నం పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి పర్యటన పేరు చెప్పి యూనివర్సిటీ ప్రాంగణంలో ముందస్తు అనుమతి లేకుండా ఎంతో విలువైన వందలాది టేకు చెట్లను ధ్వంసంచేశారు. అంతేగాక ఈ మూడు సంవత్సరాల కాలంలో ఆంధ్ర యూనివర్సిటీలో విలువైన వృక్ష సంపదను దోచుకొని వర్సిటీ అధికారులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పర్యావరణాన్ని నాశనం చేయడమేగాక,వృక్ష సంపదను అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో సహజ సిద్ధంగా ఏర్పడిన ఎర్రమట్టి దిబ్బలను, వరద ప్రవాహాన్ని ఆపి భూమిని కోతకు గురి కాకుండా పరిరక్షించే సహజ సిద్ధమైన మట్టి దెబ్బలను ధ్వంసంచేసి దాదాపుగా 2500టిప్పర్లను ఉపయోగించి ప్రోక్లైనర్లతో మట్టిని తవ్వి చదువును చేయడం జరిగింది. గతంలో విశాఖపట్నానికి తాకిన హుద్‌హూద్ తుఫాను వలన జరిగిన ప్రకృతి విధ్వంసం కన్నా ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పీవిజిడి ప్రసాదరెడ్డి చేసిన విధ్వంసమే ఎక్కువగా ఉన్నది. పై విషయాలను పరిశీలించి ఆంధ్ర యూనివర్సిటీలో అనుమతిలేకుండా పర్యావణ విధ్వంసం సృష్టించిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు తగు విచారణ జరిపి పర్యావరణ అటవీ చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించాల్సిందిగా ప్రణవ్‌గోపాల్, ఆరేటి మహేష్ కలెక్టర్‌కు విజ్ఞప్తిచేశారు.



ఆంధ్ర యూనివర్సిటీ లో సహజ సిద్ధమైన మట్టి దిబ్బలను చదును చేస్తున్న దృశ్యాలు



ఆంధ్ర యూనివర్సిటీ లో ఎ యు వి సి ప్రసాద్ రెడ్డి చేస్తున్న ప్రకృతి విధ్వంసం

## పేదవాడి బియ్యాన్ని కూడా వదలని

# దౌర్భాగ్యపు ప్రభుత్వం

- కేంద్రం ఇచ్చిన బియ్యం దారిమళ్లింపు
- ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోర వైఫల్యం
- ప్రభుత్వ విధానాలతో నష్టపోతున్న రైతాంగం
- వైసీపీ అవినీతి కేంద్రాలుగా ఆర్బీకేలు
- చంద్రన్న పాలనలో వారంలో ధాన్యం బకాయిల చెల్లింపు
- టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



అమరావతి, నవంబరు 7(చైతన్యరథం): పేదవాడి బియ్యాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం వదలడంలేదని, ఇలాంటి దౌర్భాగ్యపు ప్రభుత్వం మనకుండడం బాధాకరమని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ధాన్యం కొనుగోళ్లలో నూతన నిబంధనల తో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది రైతులు విక్రయించిన ధాన్యం బకాయిలు అందక ఇప్పటికీ అగచాట్లు పడుతున్నారు. నూతన నిబంధన లను ఉపసంహరించుకోవాల్సిన అవసరముంది. జగ న్‌రెడ్డి పాలనలో అన్నదాతలు తీవ్రసంక్షోభంలో కూరుకుపోయారు. పంటలకు మద్దతు లేదు, పంట నష్టపోయిన వారికి పరిహారం అందలేదు. రైతుభరోసా రైతు దగాగా మారింది. అన్నదాతల ఆత్మహత్యల్లో దేశం లోనే మూడో స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉంది. ఎక్కువ అప్పులున్నకుటుంబాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ధాన్యం కొనుగోళ్లలోనూ నూతన నిబంధనలతో రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ ఏడాది రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామన జగన్‌రెడ్డి మాటలు కాగితాలకే పరిమితం అయ్యాయి. కొత్తగా అమలుచేయనున్న నిబంధనలతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం విక్రయాలకురైతులు ఆపసోపాలు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికీ గతేడాది ధాన్యం బకాయిలు అందలేదు. ఈసారైనా అన్నికష్టాలు ఎదుర్కొని పంటను అమ్ముకుని, నష్టాలను పూడ్చుకుందామని యోచిస్తున్న రైతులకు జగన్‌రెడ్డి ఇష్టానుసారం మారుస్తున్న నిబంధనలతో తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

### చంద్రన్న పాలనలో వారంలో ధాన్యం బకాయిల చెల్లింపు

చంద్రన్న పాలనలో వారంలోనే ధాన్యం బకాయి లు చెల్లించగా, నేడు నెలలు గడుస్తున్నా బకాయిలు చెల్లించడం లేదు. జగన్‌రెడ్డి నూతన నిబంధనలను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్) తీవ్రంగా వ్యతిరేకిస్తుండటం పరిస్థితి తీవ్ర తకు అద్దం పడుతోంది. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పీఏసీఎస్‌లకు ఆర్‌బీకేలను ఎండార్స్ చేయగా, ఆయా పీఏసీఎస్ సిబ్బంది, సీఈవోలు ధాన్యం కొనుగోలును పర్యవేక్షణ చేయాలి. అయితే, ఈ ఏడాది సరికొత్త నిబంధనలు అమలులోకి తేవడంతో పీఏసీఎస్‌లు సహకరించడం లేదు. అనేక మంది పీఏసీఎస్‌ల సీఈవోలు ధాన్యం కొనుగోలు విషయమై వెనకడుగు వేస్తున్నారు. కొత్త నిబంధల వల్ల కలిగే సమస్యలను బయటకు చెప్పు కోలేక, అమలు చేయలేక సత మత మవు తున్నారు. పీఏసీఎస్ సిబ్బంది రైస్ మిల్లర్ల వద్దకు వెళ్లి గోనె సం చులను తీసుకురావాలి. వాటిని తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలకు అప్పగించాలి. ధాన్యం రవాణాకు సంబంధించి ప్రతి పీఏసీఎస్ ఐదు వాహనాలకు తక్కు వ కాకుండా ఆర్‌బీకేలకు ఎటాచ్ చేయాలి. గతంలో ఖాళీ గోనె సంచులను రైస్‌మిల్లర్లే రైతులకు అందించే వారు. కొత్తగా ఆ బాధ్యతలను పీఏసీఎస్‌లకు అప్ప గించడం తుగ్గక్ నిర్ణయమే. ధాన్యం తరలించే వాహ నాలను కూడా ఆర్‌బీకేలకు అప్పగించడం వల్ల అనేక సమస్యలు ఎదురు కాను న్నాయి. మరోవైపు గతేడాది ధాన్యం కొనుగోలుకు సంబంధించి పూర్తి స్థాయిలో పీఏసీఎస్‌లకు కమీషన్లు చెల్లించలేదు. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ధాన్యం కొనుగోలు నుంచి పీఏసీఎస్‌లను తప్పించాలి. పాత నిబంధనలే అనుసరించాలి.

### వైసీపీ అవినీతి కేంద్రాలుగా ఆర్బీకేలు

వైసీపీ అవినీతి కేంద్రాలుగా ఆర్బీకేలు మారాయి. ఈ-క్రాప్‌లో అవకతవకలతో పాటు వైసీపీ నేతలు చెప్పిన వారివే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు పూర్తిస్థాయిలో ఎక్కడా అమలు కావడంలేదు. గతేడాది ఇచ్చిన ధాన్యానికి రైతులకు నేటికీ సొమ్ము అందలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్‌రెడ్డి తీసుకువచ్చిన నూతన నిబంధనలతో రైతన్నలకు మరిన్ని కష్టాలు ఎదురుకానున్నాయి. ఇప్పటికైనా జగన్‌రెడ్డి ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి సక్రమంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలి. నూతన నిబంధనలను ఉపసంహరించుకోవాలి. ధాన్యం సేకరణ లక్ష్యాలను జగన్‌రెడ్డి కుదించారు. ధాన్యం కొనుగోలు చుట్టూ నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఈ ఏడాది నవంబరు వచ్చినా ఈ-క్రాప్, ఈకేవైసీ పూర్తికాలేదు. మరోవైపు బ్యాగుల కొరత వేధిస్తోంది. దీంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత ఆలస్యం అవుతోంది. గతేడాది కంటే ఈ ఏడాది ధాన్యం అధికంగా సేకరించాల్సి ఉన్నప్పటికీ జగన్‌రెడ్డి చేతులెత్తేశారు. 2019-20 ఖరీఫ్‌లో 47,83,347 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 37 లక్షల మెట్రిక్ టన్నులే లక్ష్యంగా నిర్దేశించడం జగన్‌రెడ్డి చేతగానితనానికి నిదర్శనం. బ్యాగులు 9.25కోట్లు కావాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 55 లక్షల బ్యాగులే ఉన్నాయి. ప్రభుత్వం రైతులగోడు పట్టించుకోవడంలేదు. గిడ్డంగుల్లో ధాన్యం నిల్వలు కుప్పలు తెప్పలుగా ఉన్నా కొనేనాథుడు కరువయ్యాడు. ఆర్బీకేలో చేయి తడిపితేనే పంట అమ్ముకోగలం. రైతులకు ఇవ్వాల్సిన పాత బకాయిలు వెంటనే చెల్లించాలి. చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయాల్సిన బియ్యం తరలిపోతోంది. రైతుల వద్ద పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుచేయాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు.

# దృష్టిని మరల్చేందుకే ప్రాంతాల మధ్య చిచ్చు

- కుట్రలు, కుతంత్రాలు చేస్తున్న జగన్‌రెడ్డి
- పెరిగిన జగన్ ఆస్తులు, తరిగిన ప్రజల అస్తులు
- తీరని ఉద్దానం మంచినీటి సమస్య
- పక్క రాష్ట్రాలకు తరలిపోయిన పెట్టుబడులు
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్

అమరావతి,నవంబరు 7(చైతన్యరథం): రాష్ట్రంలో రోజురోజుకు జగన్ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజల వ్యతిరేకత నుంచి వారి దృష్టి మరల్చేందుకే ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాల యంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనమాటలు యథాతథంగా... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు.మూడు రాజధానుల గురించి మాట్లాడుతున్నది ఉత్తరాంధ్ర అభివృద్ధికి కాదు.ఉత్తరాంధ్ర భూముల కోసం. మూడున్నర సంవత్సరాల్లో పూర్వపు జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉత్తరాంధ్ర ప్రాంతానికి కొత్తగా ఏర్పాటైన అనకాపల్లి, విశాఖపట్నం, మన్యం, శ్రీకాకుళంలలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా చేపట్టలేదు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎన్నినిధులు ఖర్చు చేశారో తెలపాలి. విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం అవుతుంటే ఎందుకు అడ్డుకట్ట వేయలేదో చెప్పాలి.32మంది ఎంపీలున్నా విశాఖరైల్వే జోన్‌ను ఎందుకుసాధించలేకపోయారు? అదాని డేటా సెంటర్ రాష్ట్రం నుంచి ఎందుకు తరలి పోయిందో తెలపాలి. రూ.42వేల కోట్లకు లెక్కలు లేవని కాగ్ స్వయంగా పేర్కొంది. ఉత్తరాంధ్ర ప్రజల్ని చులకనగా చూస్తున్నారు.అలా చూడొద్దు. వైసీపీ కుట్రలు, కుతంత్రాలతో మోసపోవడానికి ఉత్తరాంధ్ర ప్రజలు సిద్ధంగా లేరు. చెప్పుకోవడానికి ఏమీలేక, చేస్తున్న భూకబ్జాలు, లూటీలు, దోపీడీలు, ప్రజలపై వేసిన అధిక పన్నుల భారం,పెంచిన అధికధరల నుంచి ప్రజలదృష్టిని మరల్చడానికే ప్రాంతాల, కులాల మధ్య చిచ్చు పెట్టడానికి తెరలేపారు. రాజధానిని మార్చే అధికారం మీకులేదని రాష్ట్రంలోని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసింది.



## తీరని ఉద్దానం మంచినీటి సమస్య

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఉద్దానం ప్రాంత ప్రజల కిడ్నీ సమస్యలను రూపుమాపలేదు. ఆ ఆస్పత్రిని పూర్తిచేయలేదు. వంశధార రిజర్వాయర్ స్టేజ్ 2 నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉద్దానం ప్రాంతానికి రూ.630కోట్లతో తాగునీరుఇవ్వాల నేపథకాన్ని ఆనాడు ప్రారంభిస్తే,దాన్ని నేడు మార్పుచేశారు. వంశధార బ్యాక్ వాటర్ నుంచి నీరిస్తామని చెప్పి కమీషన్ల కోసం కక్కుర్తిపడి పథకాన్ని మార్చేశారు. ఉద్దానంలో మంచినీటి సమస్యను తీర్చలేదు. ఉత్తరాంధ్ర ప్రజల దాహార్తి తీర్చడానికి అవసరమైన సుజలస్రవంతి కార్యక్రమానికి తట్టెడు మట్టి కూడా వేయలేదు. విజయనగరం జిల్లాలో పతంజలి ఫుడ్‌పార్క్, ట్రైబల్ యూనివర్శిటీని మేం ఏర్పాటుచేశాం. బోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు 2700 ఎకరాలు సేకరించి ఇచ్చాం. శ్రీకాకుళంలో ట్రిపుల్ ఐటీని ఏర్పాటు చేశాం. భావనపాడు ఓడరేవుకు ఆనాడే రూ.3,800కోట్లకు టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాం. వైసీపీ ప్రభుత్వం కనీసం తోటపల్లి రిజర్వాయర్‌లో మిగిలిన పనులు కూడా పూర్తి చేయ లేకపోయింది. ఉత్తరాంధ్రలో కిడ్నీ ఆస్పత్రిని ప్రారంభించి, డయాల సిస్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. వంశధార ఆఫ్ షోర్ రిజర్వాయర్ పూర్తిచేసేందుకు నిధులు కేటాయించాం. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లు ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.1590కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖర్చు చేసింది కేవలం రూ.498 కోట్లు మాత్రమే.

## పెరిగిన జగన్ ఆస్తులు, తరిగిన ప్రజల అస్తులు

మూడున్నరేళ్లలో జగన్‌రెడ్డి, ఆయన వంది మాగదుల ఆస్తులు పెరిగాయి. ప్రజల ఆస్తులు అమ్ముకోవా ల్సి వచ్చింది. ఉత్తరాంధ్రలో జరిగిన 72వేల భూ రిజి స్ట్రేషన్లే వైసీపీ భూ దాహానికి నిదర్శనం. 41 వేల ఎక రాలుచేతులు మారాయంటే ఉత్తరాంధ్రలో ఎన్ని దుర్మా ర్గాలకు వైసీపీ నాయకులు ఒడిగట్టారో ప్రజలు అర్థం చేసుకోవాలి. లక్ష కోట్ల ఆస్తులు జగన్‌రెడ్డి చెడ్డీ గ్యాంగ్ పరమైన మాట వాస్తవం కాదా? రుషికొండకు బోడి గుండు కొట్టింది మీరు కాదా? దసపల్లా భూముల్లో విజయ సాయిరెడ్డి కుటుంబీకులు రూ.3వేలకోట్లు దోపి డీ చేసిన మాట వాస్తవం కాదా?బీసీలు అత్యధికంగా ఉన్న ఉత్తరాంధ్రపైన విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి? కాకినాడ పోర్టును,సెజ్‌ను విజయసాయిరెడ్డికి ధారాదత్తం చేశారు.విశాఖ మన్యంలో ల్యాటరైట్, బాక్సైట్ తవ్వకాలు చేసుకునేందుకు వైవీ సుబ్బారెడ్డికి అడ్డగోలుఅనుమతులిచ్చింది నిజంకాదా?

దేశంలో ఏ రాష్ట్రానికి లేనివిధంగా విశాఖను ఆర్థిక రాజధానిగా చంద్రబాబు తీర్చిదిద్దితే,దాన్ని గంజాయి కేంద్రంగా జగన్‌రెడ్డి మార్చాడు. ఉత్తరాంధ్రకు కేంద్రం అన్యాయంచేస్తుంటే ఉత్తరాంధ్ర నుంచి నలుగురు వైసీ పీ ఎంపీలు ఏం గడ్డి పీకుతు న్నారు? విశాఖ స్టీల్‌ప్లాం టు ప్రైవేటీకరణ చేస్తుంటే ఎందుకు అడ్డుకట్టవేయలేక పోతున్నారు. మెట్రో రైలును ఎందుకు సాధించలేకపో యారు.కేవలం జగన్‌రెడ్డి కేసుల,లూటీ, దోపిడీ కోసం ఉత్తరాంధ్ర ప్రజలను బలిపశువులను చేస్తారా?

## పక్క రాష్ట్రాలకు తరలిపోయిన పెట్టుబడులు

ఫ్రాంక్లిన్ టెపుల్ టన్, లులూ సంస్థలు ప్రక్క రాష్ట్రాలకుపారిపోవడానికి జగన్‌రెడ్డి అసమర్థతకాదా?ఆంధ్ర యూనివర్శిటీని కూడా వదలకుండా భ్రష్టు పట్టించింది మీరుకాదా?ఐఐఎం పెట్రోలియం యూనివర్శిటీ, ఫిన్ టెక్ వ్యాలీ, మిలీనియం టవర్స్‌లను నిర్మించాం. ఎన్ఏడి ఫ్లైఓవర్‌ను 90శాతం పూర్తిచేశాం.మూడు పారిశ్రామిన సదస్సులుపెట్టి 30లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు చేసుకుంటేవాటిని నాశనం చేశారు.ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా భూమి అభివృద్ధికి ఇస్తే99 శాతం అభివృద్ధి చేసిన వారికి, 1శాతం భూయజమానికి ఇవ్వడం ఎక్కడైనా ఉందా? ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు మీపార్లమెంటు సభ్యుడు పాల్పడటం నిజం కాదా? ఇదేషేర్‌తో మీ భూములు అభివృద్ధిచేసి ఇస్తానంటే మీరు ఇస్తారా జగన్‌రెడ్డి? విశాఖ భూఅక్రమాలపై సిట్ నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదు.

## వాల్తేర్ క్లబ్ కొట్టేసే ప్రయత్నం

వెయ్యి కోట్ల రూపాయల విలువైన వాల్తేర్ క్లబ్‌ను కొట్టేయడానికి ప్రయత్నించిన మాట వాస్తవం కాదా? రూ.300కోట్ల విలువైన వెంకోజీపాళెం ఆశ్రమాన్ని కబ్జా చేసింది మీరుకాదా? రూ.200కోట్ల కార్తీక వనం భూములను కబ్జా చేసింది మీరుకాదా? పంచ గ్రామాల ఆక్రమణలు ఇప్పుడు ఎందుకుపెరిగాయి? విశాఖ-చెన్నై పెట్రోల్ కారిడార్‌ను ఎందుకు పూర్తి చేయలేకపోయారు?. కీలకమైన 13 ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి రూ.25వేల కోట్లు అప్పులు తెచ్చి కనీసం 25 రూపాయలైనా విశాఖకు ఖర్చు చేశారా?

ఉత్తరాంధ్రకు వచ్చిన వెనుకబడిన ప్రాంతాలకు కేటాయించిన ఫండ్(బీఆర్జీఎఫ్) ఏమైంది? నక్సలైట్ల ప్రభావిత ప్రాంత అభివృద్ధికోసం వచ్చిన నిధులను ఏం చేశారు? బొత్సా సత్తిబాబు,బలపం ప్రసాద్ ఖాతాలకు వెళ్లాయా? గత మూడు సంవత్సరాలకు వెనకబడిన జిల్లాలకుకేటాయించిన రూ.450కోట్లు ఏమయ్యాయి? మీ ధన దాహానికి,మీ దోపిడీకి ఉత్తరాంధ్రకు కేటాయించిన నిధులను బొక్కేస్తారా? విశాఖపట్టణంలోని పేదల భూములు అప్పణంగా కాజేస్తున్నారే, ఇది న్యాయమేనా? ఆనాటి ఒప్పందం ప్రకారం ఈ కాంట్రాక్టు విలువ 700 కోట్లుగా పేర్కొంటే, 8,400చదరపు అడుగుల్లో నిర్మించే 135విల్లాలపై 1690కోట్లుగా 700కోట్లు ఎక్కడ? 1690 కోట్లు ఎక్కడ? అదనంగా మీరు వెయ్యికోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారు. ఇనాము యాక్టు ప్రకారం శ్రీకాకుళం జిల్లా పలాసలో రైతులకు చెందాల్సిన భూముల్ని ధనుంజయరెడ్డి 15వేల ఎకరాలుకాజేశారు. ముఖ్యమంత్రి పేషీలో కూర్చొని చేసే పనులు ఇవా? దీని కోసమా మీకు ఐఏఎస్‌ను అటాచ్ చేసింది?రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీషాను బదిలీచేసింది వాస్తవం కాదా? రేడియం సంస్థ జీవీఎంసీకి ల్యాండ్ ట్యాక్సు ఆరున్నర కోట్లు, నాలా పన్నుల కింద రూ.20కోట్లు చెల్లించాలి. అవేవీ చెల్లించకుండానే భవనాల అమ్మకాలకు సిద్ధమయ్యారంటే ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు లేకుండా వారు ముందుకు వెళ్లగలరా? జగన్‌రెడ్డి అండ్ కో భూముల్ని దోచేస్తున్నారు. ఇప్పటికైనా మీనాట కాలు ఆపాలి. మీ బూటకపు మాటలు కట్టిపెట్టాలి. మీ కుట్రలు, కుతంత్రాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి. ఉత్తరాంధ్ర ప్యాకేజీని ఉత్తరాంధ్రకు సాధించాలని కూన రవికుమార్‌డిమాండ్ చేశారు.

# జనం పాలిట యముడు జగన్ రెడ్డి!

## టిడిపి యువనేత నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం), నవంబర్ 7: వాస్తవ పరిస్థితులు చూస్తే జగన్‌రెడ్డి జనం పాలిట యముడిలా దాపురించాడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రాణాపాయంలో ఉన్నవారిని రక్షించే నాధుడు లేడు. చివరికి మృతదేహాలకు గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలకు ఆస్కారం లేదు.

కృష్ణా జిల్లా మంగినపూడి బీచ్‌లో 14 ఏళ్ల నవీన్ గల్లంతయితే పట్టించుకోని అధికారులు, పెదపట్నం ఒడ్డుకి కొట్టుకొచ్చిన నవీన్ మృతదేహాన్ని తరలించేందుకు సహకరించాలని కోరినా స్పందించకపోవడం దారుణం. చివరికి కుటుంబసభ్యులే బైక్‌పై విగతజీవిని తరలించడం మానవత్వంలేని జగన్ రెడ్డి పాలనకి మచ్చుతునక అని ఆయన పేర్కొన్నారు.

# ప్రతీకార రాజకీయాల్లోకి కోర్టులను లాగొద్దు

## ప్రభుత్వానికి సుప్రీంకోర్టు హెచ్చరిక



న్యూడిల్లీ: మాజీమంత్రి నారాయణకు సుప్రీం కోర్టులో ఓఊరట లభించింది. నారాయణ ముందస్తు బెయిల్ రద్దును సుప్రీం నిరాకరించింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో అక్రమాలకు పాల్ప డ్డారంటూ నారాయణపై నమోదైన కేసులో హైకోర్టు.. ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలి సిందే. హైకోర్టు ఉత్తర్వులపై ఏపీ ప్రభుత్వం.. సుప్రీం కోర్టును ఆశ్రయించింది.రింగ్‌రోడ్ అలైన్‌మెంట్‌లో, భూసేకరణలో మార్పులు చేశారని ప్రభుత్వ న్యాయ వాది వాదనలు వినిపించారు. విచారణ సంస్థలకు నారాయణ సహకరించడం లేదని కోర్టుకు తెలిపారు. దర్యాప్తునకు సహకరించకపోతే సంబంధిత కోర్టుకు వెళ్లవచ్చని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ప్రతీకార రాజ కీయాల్లోకి కోర్టులను లాగవద్దని ధర్మాసనం హెచ్చ రించింది. రాష్ట్ర ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను తోసి పుచ్చింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ గవాయ్, జస్టిస్ నాగ రత్న ధర్మాసనం విచారణ జరిపింది.

### రాములోరి భూముల్లో

# ఆక్రమణలు తొలగించండి

### ఎపి హైకోర్టు ఆదేశం

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 7: భద్రాచల సీతారామచంద్ర స్వామివారి ఆలయ భూములను పరిరక్షించాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. పురు షోత్తంపట్నంలో ఉన్న భూముల్లో ఆక్రమణలు తొల గించాలని ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రీయ వానరసేన ఏపీ అధ్యక్షులు మల్లి కార్జున మూర్తి దాఖలు చేసిన పిల్నుక విచారించిన హైకోర్టు... 917 ఎకరాల పరిరక్షణలో రాష్ట్రీయ వాన రసేన విజయం సాధించింది.

### సిఆర్ డిఎ చట్టసవరణపై

# అమరావతి రైతుల అభ్యంతరం

### కార్యాలయంలో వినతిపత్రం అందజేత

విజయవాడ(చైతన్యరథం), నవంబర్ 7: సిఆర్ డిఎ చట్టసవరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అమరావతి రైతులు సిఆర్డిఎ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. గతంలో రైతు లకు, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాలు, ఇళ్లు, ప్లాట్లు కేటాయింపుపై జరిపిన అగ్రిమెం ట్‌లు, చట్టాలు చేసిన వైనాన్ని వివరిస్తూ 22 అంశాలను రైతులు వినతిపత్రంలో ప్రస్తావిం చారు. వైసీపీ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం చట్టాలను మారుస్తోందని ఆరోపించారు. రాజ ధాని ప్రాంతంలో పేదలకు ప్లాట్ల విషయంలో జగన్ ప్రభుత్వం దురుద్దేశంతో వ్యవహరిస్తోంది. నిబంధనలు అమలు చేయాల్సినవారే అతిక్రమిం చారు. సీఆర్డీఏ చట్టం మార్పును వ్యతిరేకిస్తు న్నాం.. కాదంటే న్యాయపోరాటానికైనా సిద్ధమని వారు పేర్కొన్నారు.





# అయ్యన్నకు ప్రముఖుల పరామర్శ

నర్సీపట్నం (చైతన్యరథం), నవంబర్ 7: ఇటీవల సిఐడి అక్రమ నిర్బంధానికి గురైన మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడును పలువురు ప్రముఖులు పరామర్శించారు. మాజీమంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, పీతల సుజాత, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ తదితర ప్రముఖులు అయ్యన్నను పరామర్శించి ఆయనకు సంఘీభావం తెలిపారు. అధికారపార్టీ అక్రమాలపై అయ్యన్న సాగిస్తున్న పోరాటానికి అండగా నిలుస్తామని తెలిపారు.

# ఎన్ఆర్ఐ టిడిపి కమిటీల ప్రకటన

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

అమెరికాతోపాటు వివిధదేశాలకు చెందిన ఎన్ఆర్ఐ టిడిపి కమిటీలను తెలుగుదేశంపార్టీ అధిష్టానం ప్రకటించింది. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు ఈ కమిటీలు నియమిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.కమిటీలకు ఎంపికైన నేతలు ఆయా పార్టీ అభ్యున్నతికి తమవంతు సహకారం అందజేస్తూ సభ్యత్వనమోదుపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని తెలిపారు.

## ఎన్ఆర్ఐ టిడిపి యుకె

అధ్యక్షుడిగా వేణుమాధవ్ పోపూరి, ఉపాధ్యక్షుడిగా చక్రి మొవ్వా, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ పాలడుగు, ట్రెజరర్‌గా వెంకట రాఘవన్ వడిగెపల్లి, రీజనల్ కోఆర్డినేటర్‌గా జయకుమార్ గుంటుపల్లి, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నవీన్ జలగడుగు నియమితులయ్యారు.

## వాషింగ్టన్ డిసి (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా సుధీర్ కొమ్మినేని, ఉపాధ్యక్షుడిగా భాను మాగులూరి, ప్రధాన కార్యదర్శిగా కార్తీక్ కోమటి, ట్రెజరర్‌గా రమేష్ నక్కనబోయిన, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా యాష్ బొద్దులూరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రమేష్ గుత్తా నియమితులయ్యారు.

## ఆస్టిన్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా లెనిన్ యర్రం, ఉపాధ్యక్షుడిగా రవి కోట, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్ మేకా, ట్రెజరర్ గా హరి బాచిన, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా సుమంత్ పుసులూరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా యశ్వంత్ పెద్దినేని నియమితులయ్యారు.

## జాక్సన్ విల్లే (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా ఆనంద్ తోటకూర, ఉపాధ్యక్షుడిగా బాబు కొర్రపాటి, ప్రధాన కార్యదర్శిగా శ్రీలక్ష్మి మన్నె, ట్రెజరర్‌గా సుమంత్ ఈదర, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా అనిల్ యార్లగడ్డ, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఆనంద్ వక్కలగడ్డ నియమితులయ్యారు.

## బ్లూమింగ్ టన్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా శ్రీధర్‌కుమార్ కొమ్మాలపాటి(బాబి), ఉపాధ్యక్షుడిగా హరి రెబ్బా, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ ఆర్‌కె తలసు,ట్రెజరర్‌గా తులసికృష్ణ కన్నెగంటి, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా వెంకట్ లెక్కల, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా శరత్‌బాబు గోడి నియమితులయ్యారు.

## చికాగో (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా రవి కాకర, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ పెదమల్లు, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ యలమంచిలి, ట్రెజరర్‌గా విజయచంద్ర కొర్రపాటి, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా చిరంజీవి గల్లా, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రఘు చిలుకూరి నియమితులయ్యారు.

## బోస్టన్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా ప్రసాద్ అంకినీడు రావి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ గొంది, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ బోళ్ల, ట్రెజరర్ గా చంద్ర వల్లూరిపల్లి, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా కోటేశ్వరరావు కందుకూరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సూర్య తేలప్రోలు నియమితులయ్యారు.

## సెయింట్ లూయిస్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా కిషోర్ యార్లగడ్డ, ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జాస్తి శివప్రసాద్, ట్రెజరర్ గా పవన్ చేబ్రోలు, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా రాజా సూరపనేని, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సత్య చిగురుపాటి నియమితులయ్యారు.

## రిచ్ మండ్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా శివకుమార్ ఏటూరు, ఉపాధ్యక్షుడిగా భాస్కర్ ఆకిరి, ప్రధాన కార్యదర్శిగా గణేష్ కందుల, ట్రెజరర్ గా సత్యకిరణ్ యలమంచిలి, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా డాక్టర్ మోహన్ వర్మ యల్లంరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా హరిణి గుత్తా నియమితులయ్యారు.

## ఒమహా (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా ప్రదీప్ సోమరాజు, ఉపాధ్యక్షుడిగా జితేంద్రవర్మ కనుమూరి, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ కందిమళ్ల, ట్రెజరర్ గా విజయ్ చిన్నం, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా సత్యనారాయణ పావులూరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సాయితేజ బొప్పన నియమితులయ్యారు.

## నషువా (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా అనిల్ పొట్లూరి, ఉపాధ్యక్షుడిగా శివ దోగిపర్తి, ప్రధాన కార్యదర్శిగా గోపి నెక్కలపూడి, ట్రెజరర్ గా గౌతమ్ వలేటి, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా బాలాజీ బొమ్మిశెట్టి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా భువన మొవ్వా నియమితులయ్యారు.

## మినోపోలిస్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా వెంకటరమణ జువ్వా, ఉపాధ్యక్షుడిగా రావు గుత్తా, ప్రధాన కార్యదర్శిగా అజయ్ తాళ్లూరి, ట్రెజరర్ గా వివేక్ అల్లూరి, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా రాం వంకిన, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వేదవ్యాస్ అరవపల్లి నియమితులయ్యారు.

## మడిసన్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా శ్రీనివాసరావు మచ్చా, ఉపాధ్యక్షుడిగా విద్యాసాగర్ నల్లూరి, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్ సిగమల, ట్రెజరర్ గా కృష్ణ నందమూరి, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా కమలాకర్ చావా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రాజేష్ సోమవరపు నియమితులయ్యారు.

## కొలంబస్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా వేణు చావా, ఉపాధ్యక్షుడిగా అనిల్ గోగినేని, ప్రధాన కార్యదర్శిగా పూర్ణచంద్రరావు ఇరుకులపాటి, ట్రెజరర్ గా రవికుమార్ నవులూరి, రీజనరల్ కౌన్సిల్ ప్రతినిధిగా వేణుబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నరసింహ ముక్కపాటి నియమితులయ్యారు.

## డెట్రాయిట్ (యుఎస్ఎ)

అధ్యక్షుడిగా సురేష్ పుట్టగుంట, ఉపాధ్యక్షుడిగా సునీల్ పంట్ర, ప్రధాన కార్యదర్శిగా కిరణ్ దుగ్గిరాల, ట్రెజరర్‌గా రాంప్రసాద్ చిలుకూరి, రీజనల్ కౌన్సిల్ ప్రతినిధిగా షా ఫహాద్ సయ్యద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఉమాయాదవ్ ఒమ్మి నియమితులయ్యారు.

## ఎన్ఆర్ఐ టిడిపి బెల్జియం

అధ్యక్షుడిగా శివకృష్ణ అలవలపాటి, ఉపాధ్యక్షుడిగా కర్నా వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కీర్తిపాటి ఉమాశంకర్, ట్రెజరర్ గా కావూరి కొండయ్య, రీజనల్ కోఆర్డినేటర్ గా కొండూరు దినేష్ వర్మ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రేచర్ల జగదీష్ నియమితులయ్యారు.

## ఎన్ఆర్ఐ టిడిపి స్వీడన్

అధ్యక్షుడిగా ప్రవీణ్ ఉన్నం, ఉపాధ్యక్షురాలుగా మౌనిక గొర్రెపాటి, ప్రధాన కార్యదర్శిగా లచ్చగారి శ్రీకాంత్ రెడ్డి, ట్రెజరర్ గా గాలి సుజిత, రీజనల్ కోఆర్డినేటర్ గా లక్ష్మీనారాయణ బొలపాటి, మీడియా కోఆర్డినేటర్ గా నడుపూరవు శివ నియమితులయ్యారు.

## ఎన్ఆర్ఐ టిడిపి పోలండ్

అధ్యక్షుడిగా రావిపాటి శివ, ఉపాధ్యక్షుడిగా షేక్ షహీద్, ప్రధాన కార్యదర్శిగా చిల్లగుండ్ల మణితేజ, ట్రెజరర్ గా తన్నీరు మల్లిఖార్జునరావు, రీజనల్ కోఆర్డినేటర్ గా దుగ్గెంపూడి గోపిచౌదరి, మీడియా కోఆర్డినేటర్ గా నల్లా తరుణ్ శ్రీచంద్ర నియమితులయ్యారు.

## ఎన్ఆర్ఐ టిడిపి నార్వే

అధ్యక్షుడిగా వెంకట్ తరిగొలవు, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ ఉయ్యూరు, రీజనల్ కోఆర్డినేటర్ గా సునీల్ గుర్రం నియమితులయ్యారు.

## ఎన్ఆర్ఐ టిడిపి లాత్వియా

అధ్యక్షుడిగా షేక్ మీరా కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ గా జుజ్జవరపు జీవన్ కుమార్ నియమితులయ్యారు.

## సౌదీ, బహ్రైయిన్ సోషల్ మీడియా

ఎన్ఆర్ఐ టిడిపి బహ్రైయిన్ సోషల్ మీడియా ఇన్ చార్జిగా బాలకృష్ణ తలశిల, సౌదీ అరేబియా సోషల్ మీడియా ఇన్ చార్జిగా సారధినాయుడు వడ్లమూడి ఎన్నికయ్యారు.

## జాతీయం
## NATIONAL NEWS

# అగ్రవర్ణ పేదలకు
# రిజర్వేషన్లను సమర్థించిన సుప్రీం తీర్పు



ఢిల్లీ, నవంబరు 7:ఆగ్రవర్ణ పేదలకు (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్లు కలిపిస్తూ చేసిన 103వ రాజ్యాంగ సవరణ చట్టబద్ధమైందేనని, రాజ్యాంగ మూలసూత్రాలను ఉల్లంఘించలేదని సుప్రీం కోర్టు తెలిపింది. ఇందులో ఎలాంటి వివక్ష లేదని చెప్పింది. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ల అంశంపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి యు.యు.లలిత్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యులు గల ధర్మాసనం సోమవారం తీర్పు చెప్పింది. అగ్రవర్ణాల పేదలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ పలువురు దాఖలు చేసిన పిటీషన్లు ధర్మాసనం తిరస్కరించింది. ఈ రిజర్వేషన్లను న్యాయమూర్తులు జస్టిస్ దినేష్‌మహేశ్వరి, జస్టిస్ బేలా త్రివేది, జె.బి.పార్దీవాలా ముగ్గురు సమర్థించగా, ప్రధాన న్యాయమూర్తి యూయూ లలిత్, మరో న్యాయమూర్తి రవీంద్రభట్ వ్యతిరేకించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కొందరి ప్రయోజనాల కోసం కాక సామాజిక, ఆర్థిక అసమానతలు అంతం చేయడానికి అనుమతించబడినట్లు జస్టిస్ జె.బి.పార్దీవాలా పేర్కొన్నారు. 70 ఏళ్ల క్రితం ప్రారంభమైన రిజర్వేషన్లు దీర్ఘకాల అభివృద్ధి విద్యా రంగంలో అంతరాన్ని తగ్గించడంలో సహాయపడ్డాయన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో పాత కులవ్యవస్థ తిరిగి వచ్చిందని, ఎస్సీ, ఎస్టీలతో సమానంగా వారికి అవకాశాలు ఇస్తారనే వాదనను అంగీకరించబోమని జస్టిస్ బేలా త్రివేది పేర్కొన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత రిజర్వేషన్లపై పునః పరిశీలించవలసిన అవసరం ఉందని అన్నారు.

2019 ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను తీసుకొచ్చింది. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల పేదలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లను కల్పించింది.



## ఆడపిల్ల పుడితే
# ఆస్పత్రి ఫీజు లేదు

**పూణే డాక్టర్ గణేష్ రఖ్ 11 ఏళ్లుగా అమలు**

**2,400 మించి ఆడపిల్లల ప్రసవం**

పూణే (మహారాష్ట్ర), నవంబరు 7: ఆ ఆస్పత్రిలో ఆడపిల్లను ప్రసవిస్తే ఆస్పత్రి ఫీజు చెల్లించవలసిన అవసరంలేదు. మహారాష్ట్రలోని పూణే సిటీలోని హదప్సర్ ప్రాంతంలో మెటర్నిటీ-కమ్-మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి నిర్వహిస్తున్న డాక్టర్ గణేష్ రఖ్ 11 ఏళ్లుగా సామాజిక బాధ్యతగా దీనిని కొనసాగిస్తున్నారు. డాక్టర్ గణేష్ రఖ్ ఆడపిల్లలను రక్షించడానికి బేటీ బచావో జనాందోళన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆడపిల్లల తల్లిదండ్రులను ప్రోత్సహించేందుకు ఆయన తన ఆస్పత్రిలో ఆడ పిల్లలు పుడితే ఫీజులను తీసుకోవడంలేదు. లింగ వివక్షను తొలగించడంలపై వారికి అవగాహన కల్పించేందుకు ఆడపిల్లల తల్లిదండ్రుల నుంచి ఫీజు వసూలు చేయటం లేదు. ఇలా తమ ఆస్పత్రిలో 2,400 మంది కంటే ఎక్కువ మంది ఆడపిల్లలను ప్రసవించినట్లు డాక్టర్ రఖ్ చెప్పారు. తమ ఆస్పత్రిలో ఆడపిల్ల పుడితే కేక్‌కట్ చేసి తల్లిదండ్రులపై ప్రశంసలు కురిపిస్తామని,వారిని సన్మానించడంతోపాటు వేడుక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రిలో ఆడపిల్ల పుట్టినప్పుడల్లా ఆస్పత్రి ఫీజు మొత్తం మాఫీ చేస్తామని చెప్పారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తల్లులను పసిపాపలతో ఆటోరిక్షాలో వారి ఇళ్లకు పంపే ఏర్పాటు కూడా డాక్టర్ రఖ్ చేస్తున్నారు.

## సామూహిక అత్యాచారం,
# హత్య కేసులో ఉరి శిక్షలు రద్దు

**ముగ్గురు నిందితులను నిర్దోషులుగా ప్రకటించిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ, నవంబరు 7: పదేళ్ల క్రిందట ఢిల్లీ చావ్లా ప్రాంతంలో జరిగిన సామూహిక అత్యాచారం, హత్య కేసులో ముగ్గురు దోషుల ఉరిశిక్షను సుప్రీం కోర్టు సోమవారం రద్దు చేసింది. వారిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో నిందితులైన రాహుల్, రవి, వినోద్‌లకు ట్రయల్ కోర్టు మరణశిక్ష విధించింది. ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి లలిత్ నేతృత్వంలోని ధర్మాసనం వారిని నిర్దోషులుగా తేల్చింది.

ఉత్తరాఖండ్‌కు చెందిన ముగ్గురు యువకులు 2012లో ఢిల్లీ చావ్లా ప్రాంతంలో 19 ఏళ్ల యువతిపై సామూహిక అత్యాచారం చేసి, ఆ తరువాత ఆమెను చిత్రహింసలకు గురిచేసి హత్యచేశారన్న ఆరోపణలతో అప్పట్లో కేసు నమోదైంది.

ఈ కేసుపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు ముగ్గురు నిందితులను దోషులగా నిర్ధారించి, వారికి మరణ శిక్ష విధించింది. ట్రయల్ కోర్టు తీర్పును నిందితులు ఢిల్లీ హైకోర్టులో సవాలు చేశారు. హైకోర్టు 2014లో ఆ శిక్షను ఖరారు చేస్తూ తీర్పు చెప్పింది. తమకు విధించిన మరణశిక్షను రద్దు చేయాలని ముగ్గురు దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఈ కేసును విచారించి, వారు నిర్దోషులని తీర్పు చెప్పింది. కాగా, బాధితురాలి కుటుంబ సభ్యులకు ఈ తీర్పు చాలా బాధ కలిగించింది. వారు తీవ్ర అసంతృప్తికి లోనైయ్యారు. ఈ కేసు విషయమై తాము న్యాయపోరాటం కొన సాగిస్తామని చెప్పారు.






## వాతావరణ మార్పులపై
# వేగంగా స్పందించాల్సిన సమయమిది
### కాప్ - 27 సమ్మిట్‌లో రిషి సునక్

లండన్: వాతావరణ మార్పులపై వేగంగా చర్య తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునక్ పేర్కొన్నారు. బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రపంచవేదికపై ఈజిప్ట్‌లో జరిగిన కాప్ -27 సదస్సులో సునాక్ తొలి ప్రసంగం చేశారు.

వాతావరణ సంరక్షణ నిధికి 11.6బిలియన్ పౌండ్లు వెచ్చించడానికి తాము కట్టుబడి ఉండటమే తమ నిబద్ధతకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు.

కాప్ 26 అధ్యక్షుడు, భారత సంతతికి చెందిన మాజీ మంత్రి అలోక్‌శర్మకు సునాక్ ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు, వాతావరణ మార్పులు వేగంగా సంభవించడానికి కారణమని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ధనిక దేశాల కార్బన్ తో అధికభారం పడుతోంది,దీనినిఏదో ఒకవిధంగా తగ్గించాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆ దేశాల్లో స్వచ్ఛమైన పర్యావరణ వృద్ధికి, స్వంత ఫాస్ట్ ట్రాక్‌ను అందించడంలో మేము సహాయం చేస్తామని తెలిపారు. గత సంవత్సరం COP 26 సమ్మిట్‌లో దివంగత క్వీన్ ఎలిజబెత్ II చేసిన ప్రసంగాన్ని సునక్ ప్రస్తావించారు. అక్కడ దేశాలు కలిసి వస్తే వాతావరణంపై ఆశ చిగురిస్తోందని ఆమె అన్నారు. దేశాలు ఉమ్మడిగా కలిసినప్పుడు చరిత్ర ఎలా చూపిస్తుందో ఆమె ప్రసంగంలో ప్రతిబింబించింది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కరోనా మహమ్మారి విచ్ఛిన్నం చేసింది, అయినప్పటికీ 90 శాతం దేశాలు ఇప్పుడు సున్నా కాలుష్యలక్ష్యాలపై సంతకం చేశాయని సునాక్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు 11.6 బిలియన్ పౌండ్‌లను వెచ్చిస్తాం... ఇందులో భాగంగా మేము ఇప్పుడు మా నిధులను 2025నాటికి 1.5 బిలియన్ పౌండ్లకు మూడురెట్లు పెంచుతామని తెలిపారు.వాతావరణ మార్పులవల్ల ఏర్పడే అస్తిత్వ ముప్పును వివరిస్తున్నప్పుడు బార్బడోస్ ప్రధాన మంత్రి మోట్లీని ఉద్దేశించి మాట్లాడుతూ నేను చెబుతున్నది వినండి లేదా పాకిస్తాన్‌లోని వినాశకరమైన వరదలను చూడండి, ఇక్కడ నీటి అడుగున ప్రాంతం మొత్తం యునైటెడ్ కింగ్‌డమ్‌తో సమానంగా ఉంటుందని అన్నారు. 33 మిలియన్ల మంది ప్రజలు స్థానభ్రంశం చెందడం, వ్యాధి ప్రబలడం, నీటి ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందడం మీరు చూసినప్పుడు మా వాగ్దానాలను గౌరవించడం నైతికంగా సరైనదని మీకు తెలుసు. కానీ అది ఆర్థికంగా కూడా సరైనదే. వాతావరణ భద్రత ఇంధన భద్రతతో చేతులు కలిపి ఉంటుంది అని సునాక్ అన్నారు.

## యుఎస్ మధ్యంతర ఎన్నికలలో
# 40 మిలియన్లకు పైగా ముందస్తు బ్యాలెట్లు

వాషింగ్టన్: హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ లో 435 మంది సభ్యులను, సెనేట్‌లో మూడింట ఒక వంతు మందిని, వివిధ రాష్ట్ర, స్థానిక పదవులకు ఎన్నుకోవడానికి అమెరికన్లు మంగళవారం ఎన్నికలకు వెళ్లనున్నారు. మధ్యంతర ఎన్నికలకు ముందు 40 మిలియన్లకు పైగా అమెరికన్లు ముందస్తు బ్యాలెట్‌లు వేశారు. రెండేళ్ల క్రితం కంటే ఈ సంఖ్య అధికంగా ఉన్నట్లు %ఖూ% ఎన్నికల ప్రాజెక్ట్ సోమవారం తెలిపింది. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో 435 మంది సభ్యులను, సెనేట్‌లో మూడింట ఒక వంతు మందిని, అనేక రాష్ట్ర మరియు స్థానిక పదవులను ఎన్నుకోవడానికి అమెరికన్లు మంగళవారం ఎన్నికలకు వెళతారు. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో చాలా వరకు ఓటర్లు ముందుగా, వ్యక్తిగతంగా, మెయిల్ ద్వారా బ్యాలెట్‌లు వేయడానికి అనుమతి ఉంది. ఇది కోవిడ్-19 మహమ్మారి సమయంలో జరిగిన 2020 అధ్యక్ష ఎన్నికల సమయంలో విస్తృతంగా వ్యాపించింది. యుఎస్ ఎన్నికల ప్రాజెక్ట్ ప్రకారం సోమవారం నాటికి 18.5 కంటే ఎక్కువ ప్రారంభ ఓట్లు వ్యక్తిగతంగా, 22.3 మిలియన్లు మెయిల్ ద్వారా మొత్తం 40.8 మిలియన్ల ఓట్లు వచ్చాయి. 2018 మధ్యంతర కాలంలో 39.1 మిలియన్ల మంది ఓటు వేసినట్లు పేర్కొంది. రిపబ్లికన్ చట్టసభ సభ్యులు ఎన్నికలు దగ్గరగా ఉన్న అనేక రాష్ట్రాల్లో ముందస్తు ఓటింగ్‌పై సాంకేతిక అభ్యంతరాలు వ్యక్తం చేశారు.




ఉదాహరణకు పెన్సిల్వేనియాలో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం మెయిల్-ఇన్ ఓట్లను ఎన్వలప్‌పై వ్రాసిన తేదీని కలిగి ఉండకపోతే వాటిని లెక్కించలేమని తీర్పునిచ్చింది. ఈ నిర్ణయం వేలాది బ్యాలెట్‌లను ప్రభావితం చేయగలదు. రిపబ్లికన్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత వారం ధృవీకరించని బ్యాలెట్‌లు కీలకమైన పెన్సిల్వేనియాలోని ఓటర్లకు మెయిల్ చేయబడిందని ఆరోపించాడు. అయితే ఈ వాదనను రాష్ట్ర ఎన్నికల అధికారులు తోసిపుచ్చారు. ట్రంప్ తప్పుడు వాదనలను అతని రిపబ్లికన్ పార్టీకి చెందిన చాలా మంది సభ్యులు కూడా ప్రతిధ్వనించారు.

# అభివృద్ధి చేతగాని అసమర్ధ వైసిపి ప్రభుత్వం

● టీడీపీ తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి



మంగళగిరి (చైతన్యరథం) నవంబరు 07: మంగళగిరి మండలం కాజ గ్రామంలో సోమవారం సాయంత్రం ఇంటింటికి తిరుగుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెరిగిన నిత్యావసర సరుకుల వ్యత్యాసాన్ని వివరిస్తూ టీడీపీ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి, పరిపాలన చేతగాని అసమర్ధ వైసిపి ప్రభుత్వం ప్రజలపై అధిక పన్నుల భారాన్ని మోపి దోచుకుంటుందన్నారు. పేదవానికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వడం చేతగాని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను అంటూ పన్నులు మోపటమే కాకుండా, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల నుండి దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యవసరాలు ధరలు పెరిగి పేద ప్రజల జీవనం కష్టపరంగా మారితే నియంత్రించాల్సిన ప్రభుత్వం మరింత చార్జీలు పన్నులు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. సమస్యలపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి అరాచక పాలన సాగిస్తున్నారని, కాజ గ్రామంలో సుందరయ్య చెరువు మట్టిని ఎమ్మెల్యే ఆర్కే తరలించుకు వెళ్తున్నారని వ్యాఖ్యానించారు. మూడున్నర సంవత్సరాల వైసిపి పరిపాలనలో కాజ గ్రామ అభివృద్ధి శూన్యమని, రానున్న ఎన్నికల్లో ఇటువంటి దుష్టపాలనకు ప్రజలు చరమగీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట పార్ధసారథి, గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మ సుకుమార్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు కటారి అప్పారావు, మండల తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య, మండల కమిటీ సభ్యులు చింకా కోటేశ్వరరావు,టీడీపీ సీనియర్ నాయకులు కట్టెపోగు వెంకయ్య, దానబోయిన రామరాజు,నంబూరి సాల్మన్ రవి, తాతా కోటయ్య, దొడ్డక్క గంగరాజు,చావలి శంకర్రావు,గుమ్మ సాంబయ్య,కొండూరు శ్రీనివాసరావు,చిరుబోయిన పోలురాజు,కంకణాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మత్తులు చేపట్టలేని ప్రభుత్వం

# మూడు రాజధానులు నిర్మిస్తుందా? చల్లా బాబు



పుంగనూరు (చైతన్యరథం) నవంబరు 07: జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలోని రోడ్ల పరిస్థితి దారుణంగా తయ్యారైయ్యాయని అడుగుకో గుంత... గజానికో గొయ్యిలా పరిస్థితి మారిందని టీడీపీ నేత చల్లా బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పలు ఆర్.అండ్.బీ రహదారులు దెబ్బతిన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫలితంగా గుంతలు పడిన రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరి ముఖ్యంగా కలికిరి మెయిన్ రోడ్డులో పడిన గుంతలో నిలిచిన నీటిని ఆయన తోడి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చల్లా బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లు వేయలేని ప్రభుత్వం మూడు రాజధానులు పెడతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే రోడ్లు మరమ్మత్తులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# కందుకూరులో అక్రమ నిర్మాణాలపై ఇంటూరి ఫిర్యాదు

● జిల్లా సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు




కందుకూరు (చైతన్యరథం) నవంబరు 07: పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్‌లోని, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సబ్‌కలెక్టర్ శోభితకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఫిర్యాదు చేశారు. అనుమతి లేని నిర్మాణంపై రెండు రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, పనులు మాత్రం రాత్రి, పగలు కొనసాగుతున్నాయని ఇంటూరి నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. నిర్మాణం వలన పోస్టాఫీస్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని వివరించారు. వెంటనే పనులు నిలిపివేయాలని నాగేశ్వరరావు కోరగా సంబంధిత వ్యక్తలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని సబ్‌కలెక్టర్ శోభిత హామీ ఇచ్చారని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలూరులో వాల్మీకి బోయల ధర్నా

● మోసకారి మోసం చేస్తున్న జగన్‌రెడ్డి

● కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నిరసన



ఆలూరు (చైతన్యరథం) నవంబరు 07: ఆలూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో వాల్మీకులు పెద్ద ఎత్తున ఆలూరు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. బస్టాండ్ దగ్గరలో ఉన్న వాల్మీకి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో వాల్మీకి బోయలను ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు పంపించారని అన్నారు. కొన్ని కారణాల వల్ల అనాడు కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదని, ఆ బిల్లు పార్లమెంట్ వద్ద నిలిచిపోయిందన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వం బోయలను ఎస్టీలుగా గుర్తిస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి మూడున్నర సంవత్సరాలైనా ఇప్పటి వరకు ఆ ఊసే లేదన్నారు. ఎన్నికలు దగ్గర పడే సమయంలో మరోసారి మోసం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మరోసారి మోసపోయే అవకాశం జగన్‌రెడ్డికి ఇవ్వొద్దన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారిక సభ్యులు ఆరెకలు రామకృష్ణ, కర్నూలు జిల్లా వాల్మీకి బోయ సాధికారిత కన్వీనర్ భాస్కర్ నాయుడు, గణేకల్లు బి.విరుపాక్షి, అలసంద గుత్తి సోము, కణేకల్లు పి.యలప్ప, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు అభివృద్ధి పనులకు బండారు శంకుస్థాపన



కొత్తపేట (చైతన్యరథం) నవంబరు 07: కొత్తపేట నియోజకవర్గం వాడపాలెం గ్రామంలో సర్పంచ్ త్సామబాబు ఆద్వర్యంలో జరిగిన రోడ్డు అభివృద్ధి పనులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. జగన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో కనీసం ఒక అడుగు కూడా రోడ్డు నిర్మాణం చేపట్టలేదని, కనీసం గతంలో చేసిన పనులకు సంబంధించి నిధులు కూడా విడుదల చేయాలేదన్నారు. గ్రామాల్లోని రోడ్ల పరిస్థితి మరి దారుణంగా మారాయని, కనీసం తట్టెడు మట్టి వేసే పరిస్థితి లేదన్నారు. చాలా గ్రామాల్లో స్వరంచులే స్వచ్ఛందంగా నిధులు వినియోగించి రోడ్ల నిర్మాణాలు చేవడుతున్నారని ప్రభుత్వం మాత్రం కనీసం పట్టించుకోవడం లేదన్నారు.

# 324 సెక్షన్‌తో చేతులు దులుపుకుంటారా?

● నందిగామ ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలి : శావల దేవదత్




తిరువూరు (చైతన్యరథం) నవంబరు 07: ఈ నెల 4వ తేదీన నందిగామ, మరియు జగ్గయ్యపేట పర్యటనలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై జరిగిన రాళ్ల దాడిని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ఖండించారు. దాడి ఘటనలో గాయపడిన ప్రభుత్వ అధికారి సిఎస్ఓ అందుబాటులో లేక వాట్సాప్ ద్వారా ఇచ్చిన ఫిర్యాదును కోర్టు సమర్పించడం కుదరని కాలయాపన చేసి అనంతరం వారు స్వయంగా ఇచ్చిన ఫిర్యాదును అందుకొని సెక్షన్ నెంబర్ 324తో కేసు బనాయించి చేతులు దులుపుకున్నారని, ప్రభుత్వ అధికారికి రక్త గాయాలైనప్పుడు సెక్షన్ 353,189లను మరియు ప్రభుత్వ అధికారి విధులకు ఆటంకం కలిగించిన భావనకు 359 సెక్షన్ కూడా వర్తిస్తుందని, నందిగామ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వర్గాలు సాక్షాలు ఇచ్చినను విచారణ వేగవంతం చేయకుండా ఇప్పటివరకు ముద్దాయిలను అరెస్టు చేయలేదని దీనికి వైసిపి నాయకులు అండతో పోలీసుల చర్యలపై దేవదత్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తిరువూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని ఉమామహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెదురు వెంకటనర్సిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, కౌన్సిలర్స్ షేక్ అబ్దుల్ హుస్సేన్, నాళ్ళ సురేంద్ర, మాజీ యంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, సింధు శ్రీను, కందిమళ్ళ శేషగిరిరావు, బూరుగు నారాయణరావు,కారుమంచి సుబ్బారావు,ఇనుగంటి మధుసూదనరావు,కొమ్మినేని నాని,ఈడా నరసింహారావు మొదలగు వారు పాల్గొన్నారు

# మద్యపాన నిషేధ హామీకి కట్టుబడాలి

● డిమాండ్ చేసిన అనంత బీసీ నేతలు




అనంతపురం (చైతన్యరథం) నవంబరు : తాను అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మద్యసాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక వాడవాడల మద్యం షావులు నిర్వహించి ప్రజల్ని దోచుకుంటున్నారని జిల్లా టీడీపీ నేతలు మండిపడ్డారు. ఆనాడు తన పాదయాత్రలో గీత కార్మికుల కుటుంబాలను ఆదుకుంటానని చెప్పిన జగన్‌రెడ్డి గీత కార్మికుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. గీత కార్మిక వర్గానికి జీవో నెంబర్ 693తో కల్లుగీత కార్మికులకు, ప్రమాదవశాత్తూ మరణిస్తే పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తుందని, ఈనాటి వైఎస్సార్సీపి ప్రభుత్వం గొప్పలు చెప్పడం దప్ప ఒక్క పైసా కూడా ఇవ్వలేదన్నారు. గీత కార్మికుల కుటుంబంలో చనిపోయిన వారికే ఉద్యోగం ఇస్తామని జీవోపాస్ చేయాలని, లైసెన్సుదారుల్ని కూడా టూవీర్లు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఆనాడు బీసీల కోసం ఆదరణ పథకం కింద తెలుగుదేశం ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసింది, బీసీ సప్లై నిధులు 90% సబ్సిడీతో అన్ని వర్గాలకి ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. ఈనాడు బీసీ సప్లై నిధులకు మంగళం పాడిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. మద్యపాన నిషేధానికి కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు మేకల గోపాల్‌గౌడ్, రుద్రంపైట సీనియర్ నాయకులు చెరుకూరి సుధాకర్, రుద్రంపైట టీడీపీ బీసీసెల్ అధ్యక్షులు గంగవరం అంజి, 40 డివిజన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్ చౌదరిలు పాల్గొన్నారు.

# దళితులకు తీరని అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం : మాజీమంత్రి గొల్లపల్లి



సఖినేటిపల్లి (చైతన్యరథం) నవంబరు 07: రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వం దళితులకు తీరని అన్యాయం చేస్తుందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గొంది గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు కొల్లు సామెూరు అధ్యక్షతన జరిగిన టీడీపీ గ్రామశాఖ సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా, నియోజకవర్గ పరిశీలకులుగా చిటికిన రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపైన దాడులు పెరిగిపోయన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, దళితులపై ధమనకాండ సాగుతుందన్నారు. రాష్ట్రంలో దళితులు అందరు కళ్ళ ఉండి కూడ ఏమి చూడకూడదు మా ప్రభుత్వం ఏమి చేసినా దళితులు అనే విధంగా వైసీపీ నాయకుల తీరు ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన పవిత్రమైన ఓటును క్షణిక ఆవేశంలో అర్హత లేని పరిపాలన చేతకాని, దళితుల పట్ల ప్రేమ లేని వాళ్ళకు, దళితులను అణగదొక్కే వారికి ఓట్లే వేసి మనకు అన్యాయం చేసుకుంటున్నామని అన్నారు. దళిత జాతిని జగన్‌రెడ్డి ప్రభుత్వంలో వంద సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లాడని అన్నారు. ఒక్క ఛాన్స్ అని అడిగిన వ్యక్తిని నమ్మి ఓట్లు వేసి గెలిపించుకుని ఈ రాష్ట్రంలో దగాపడింది దళిత జాతి అని గొల్లపల్లి అన్నారు. ఈ ప్రభుత్వం ఒకే ఒక్క ఛాన్స్ అని దళితుల ఓట్లుతో అధికారంలోకి వచ్చి అదే దళిత సామాజిక వర్గాల వారికి అన్యాయం చేస్తూ అణగదొక్కకుతుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేసిన పాపానికి దళిత జాతి మనుగడ ప్రశ్నర్ధకంగా మారింది, ఈ ప్రభుత్వం దళితుల్ని నట్టేట ముంచిందని గొల్లపల్లి అన్నారు, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి దళితుల చేతిలో ఉన్న అసైన్డ్ భూములను కూడ ఈ ప్రభుత్వం దౌర్జన్యంగా లాక్కుని దళిత జాతిని ఆర్ధికంగా నాశనం చేసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని సర్వనాశనం చేసిన వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ ఆర్థికస్థితిపై దెబ్బతీస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డికి, ఆ పార్టీ నాయకులకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# గిరిజనుల సమస్యలపై నిమ్మక పోరుబాట

● చలో ఐ.టి.డి.ఏ చేపట్టిన టీడీపీ నేత




పాలకొండ (చైతన్యరథం) నవంబరు 07: గిరిజన సమస్యలపై పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో చలో ఐ.టి.డి.ఏ సీతంపేట కార్యక్రమాన్ని నిమ్మక జయక్రిష్ణ చేపట్టారు. ఈ మేరకు పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. బోయ, వాల్మీకి, బెంతుఒరియా, మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆనంద్ శామ్యూల్ ఏకసభ్య కమిటీని నియమించిందని, జీవో నంబర్-52ను విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సవర బాషా వలంటీర్స్‌ను తక్షణమే రెన్యువల్ చేయాలని, జీవో నెంబర్-3 షెడ్యూల్ ప్రాంతంలో తిరిగి పునరుద్ధించాలన్నారు. ఐటీడీఏలో స్పెషల్ డీఎస్సీని నిర్వహించడంతో పాటు నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో కలపాలన్నారు. బెస్ట్ ఎవాల్యూబుల్ స్కూల్స్‌ను మరల గిరిజనుల కొరకు పునరుద్ధించాలి. ట్రై కార్ లోన్లు నిరుద్యోగ యువతి,యువకులకు ఇవ్వాలి. రోడ్లు సౌకర్యాలు లేని గ్రామాలకు రోడ్లు మరియు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి. ఆర్.వో.ఎఫ్.ఆర్ పట్టాలు అర్హులైన గిరిజనులకు పంపిణీ చేయాలి. ఏనుగుల విధ్వంసం వలన పాడయ్యే పంటలకు నష్టపరిహారం అందిస్తూ, ఏనుగులను శాశ్వతంగా సీతంపేట మండలం నుండి తరలింపు చేయాలని స్థానిక ఐ.టీ.డీ.ఏ పీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు, సవరతోట ముఖలింగం, నిమ్మల కోర, సుభాష్, బిడ్డిక అప్పారావు, ఉమామహేశ్వరరావు,రామారావు,లక్ష్మణరావు,జీలకర్ర మోహన్, గణేష్, వేణువు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న గవర్నర్

● పరిపాలనను గాడిలో పెట్టాలి : గద్దె

విజయవాడ తూర్పు (చైతన్యరథం) నవంబరు 07: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతుంటే ఆ ప్రభుత్వాన్ని, పాలకులను గాడిలో పెట్టాల్సిన బాధ్యత గర్నర్‌పై ఉందని, అటువంటి ఉన్నతమైన హెదాలో ఉన్న గవర్నర్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి తప్పులో కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 7వ డివిజన్ నిమ్మతోట సెంటర్ ఏరియాలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించి స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం 6వ డివిజన్‌కు చెందిన భారతి, బంగారమ్మలకు రూ.30 వేలు విలువ చేసే రెండు తోపుడు బళ్ళు, నరసయ్యకు రూ.25 వేలు విలువ చేసే ఇస్త్రీ బండిని తన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటమే గవర్నర్ పని అని, ఆంధ్రప్రదేశ్లో జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం తప్పులు మీద తప్పులు చేస్తూ, ప్రశ్నించిన వారిని అరెస్టులు చేస్తుంటే అవి గవర్నర్‌కు కన్పించడం లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నందిగామ పర్యటన సమయంలోనే ఎప్పుడూ లేనివిధంగా కరెంటు పోయిందని, కరెంటు పోయిన సందర్భంలోనే రాళ్ళు విసిరారని, దీని వెనుక దాగున్న వైకాపా పెద్దలపై తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందన్నారు. తెలంగాణాలో అక్కడి ప్రభుత్వం ప్రజలకు, ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టేలా ఎటువంటి



తప్పుడు కార్యక్రమాలు చేసినా అక్కడి గవర్నర్ ప్రజల పక్షాన నిలబడుతుంటే, ఏ.పిలోని గవర్నర్ ప్రభుత్వ పెద్దల పక్షాన నిలబడుతున్నారన్నారు. చంద్రబాబుపై దాడి జరిగిన ఘటనలో సజ్జల హస్తం, స్థానిక వైకాపా ప్రజాప్రతినిధుల అండా ఉన్నాయని తెలిపారు.

అనంతరం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా తెదేపా నాయకులు కేశినేని శివనాథ్ మొబైల్ క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని 7వ డివిజన్ నిమ్మతోట సెంటర్ వద్ద శాసనసభ్యులు గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాళ్ళు వేయడం, ప్రజల ఆస్తులను ధ్వంసం చేయడం వైకాపా వారి విధానమని, పేదల కడుపు నింపడం తెలుగుదేశం విధానమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు పటమట సతీష్ చంద్ర, వడాల గంగాధర్, అమిర్నేని కరుణకుమారి, దయాల శిరీషా గాంధీ, పొనుగుమాటి మోహనరావు, దోమకొండ రవి, అన్నే వసంత రాయులు తదితరులు పాల్గొన్నారు

# విజయవాడలో అత్యాచారానికి గురైన 7 ఏళ్ల బాలిక

● నిందితుడ్ని శిక్షించాలని తెలుగు మహిళల నిరసన



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 07: ఏడేళ్ల బాలికపై 48 సంవత్సరాల వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన అవమానవీయ ఘటన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పాతరాజరాజేశ్వరిపేటలో ఆదివారం చోటుచేసుకుంది. గత ఆదివారం పక్క ఇంటిలో ఉన్న బాలికకు బొమ్మలు కొని ఇస్తానని చెప్పి ఇంట్లోకి పిలిచి నోట్లో దుస్తులు కుక్కి అత్యాచారం చేశాడని, పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేయాలని తెలుగు మహిళ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. బాధిత చిన్నారిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. ప్రస్తుతం బాలిక కోలుకుంటుందని, బాధిత బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దారుణానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, దిశ చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతపై దాడి జరిగితే బెయిలబుల్ (324) కేసులా? : దేవినేని ఉమా



మైలవరం (చైతన్యరథం) నవంబరు 07: ప్రధాన ప్రతిపక్ష నాయకుడి భద్రతపట్ల జగన్ సర్కార్ స్పందించిన తీరు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని మైలవరం నియోజకవర్గ టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడిపై అనుమానాలున్నాయని ఆరోపించారు. నిందితులకు బెయిల్ వచ్చేలా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దారుణమన్నారు. నిందితులకు సహకరించేలా జగన్ ప్రభుత్వ వైఖరి ఉందని దేవినేని మండిపడ్డారు. ఏపీలో అరాచక పాలన కొనసాగుతోందని ఆయన మండిపడ్డారు. జగన్ పాలనా వైఫల్యంతో ఏపీని అధోగతిపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగి ఐదురోజులైనా ఇప్పటికి చర్యలు లేకపోవడం దారుణమన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై విజయవాడ నుంచి దుండగులొచ్చి దాడి చేసినా... వారిపై కేసులు లేవు, ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయలేదు. ఇంతవరకు అరెస్ట్ లేకపోగా జగన్‌రెడ్డి వారికి పార్టీ పదవులిచ్చాడని, చంద్రబాబు యాత్రపై జరిగిన రాళ్ల దాడిలో సి.ఎస్.ఓకు గాయాలైన 324 బెయిల్ బుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో పోలీసుల తీరు దారుణంగా ఉందని వైసీపీ నాయకులకు ఊడిగం చేస్తూ ప్రతిపక్షాలను అక్రమ అరెస్టులు చేస్తున్న అధికారులకు రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అయ్యన్న అరెస్టు

● పరామర్శించిన జ్యోతుల నెహ్రూ



నర్సీపట్నం (చైతన్యరథం) నవంబరు 7: వైసీపీ ప్రభుత్వ పాలనంత కక్ష సాధింపు చర్యలకే ఉపయోగిస్తుందని జ్యోతుల నెహ్రూ మండిపడ్డారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మాజీ మంత్రి టీడీపీ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడుని నెహ్రూ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పరిపాలన విధానం చూస్తుంటే కక్ష సాధింపు చర్యలను ఎజెండాగా చేసుకుని ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారని శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన ప్రభుత్వం పోలీసులను సిఐడిలను ఉపయోగించి ప్రతిపక్షాలపై దాడులు చేస్తూ రాష్ట్రంలో భయానక వాతావరణ సృష్టిస్తుందని అందుకు నిదర్శనం అయ్యన్నపాత్రుడు అరెస్టేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలచర్ల సత్యనారాయణ జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి గల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దరబోయిన ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం



నూజివీడు (చైతన్యరథం) నవంబరు 07: వీధిలైట్లు కూడా వేయించలేని దుస్థితిలో మున్సిపల్ అధికార పక్షం ఉందని పాపం వారు మాత్రం ఏం చేస్తారు జగనన్న మున్సిపల్ నిధులు ఖాళీ చేస్తే అంటూ నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని 1వ వార్డులో ఎమ్.ఆర్ అప్పారావు కాలనీ లో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అతి పెద్ద మోడల్ కాలనీగా చెప్పే అధికార పార్టీ నాయకులు ఎమ్.ఆర్ అప్పారావు కాలనీని మురికివాడగా తీర్చిదిద్దారన్నారు. కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు అవుతున్నా రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకపోవడం ఏంటనీ ప్రశ్నించారు. నూజివీడును అభివృద్ధి చేసింది తామేనని చెప్పుకుంటున్న అధికారపార్టీ నాయకులు ఒక్కసారి కాలనీలోని రహదారిలో తిరిగితే అర్థమౌతుదన్నారు. అస్తవ్యస్త డ్రైనేజీతో మురుగునీటి మయంగా రహదారులు ఉన్నాయని కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయలేకపోతున్నారని ఆయన విమర్శించారు. కృష్ణా జలాలు సరఫరాకు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసిన రెండు మూడు రోజులకు ఒకసారి త్రాగునీరు సరఫరా చేయాల్సిన దుస్థితి ఉందని ప్రతిరోజు త్రాగునీటి సరఫరా చేయాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత కాలనీలో ప్రతి రహదారిని అభివృద్ధి చేసి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తానన్నారు. జి ప్లస్ త్రీ ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి చేసి మౌలిక వసతుల కల్పన చేసి లబ్దిదారులకు ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం ఇక్కడి ప్రజా ప్రతినిధులు ఉ ఒడడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు,జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంతి రాజశేఖర్,పట్టణ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మండా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కందుపల్లి చేన్నారావు, వార్డ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మోహన్ రావు, సెక్రటరీ సయ్యద్ నజీమా, గోపి, సతీష్, జి.లక్ష్మణ, గంట శ్రీకృష్ణ, మున్నా, సిద్దయ్య,ఏలూరు పార్లమెంట్ మహిళా కమిటీ సభ్యురాలు గోల్లు దుర్గాదేవి, కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్, మాజి కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, వేమూరి కృష్ణ,కండోజి, నూజివీడు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మునునూరు రాజా, నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల సత్యనారాయణ (నాని), టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని,షేక్ వజీర్, రాయి రంగారావు, గోళ్ళ చింతలు, కాటూరి దుర్గాప్రసాద్,షేక్ మునాఫ్, శ్రీ రెడ్డి సత్యనారాయణ,షేక్ జిలానీ,ముళ్ళపూడి రామారావు, తురక మాణిక్యాలరావు, మరడా దుర్గారావు, తుమ్మలపల్లి అశోక్, పందెటి వెంకటేశ్వరరావు, తల్లిబోయిన కృష్ణ,తల్లిబోయిన వెంకటేష్,కల్వకొల్లు కృష్ణ,నల్లిబోయిన కోటేశ్వరరావు,తేనేటి కిరణ్,కొణతం మారయ్య బాబు,రవి బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక చార్జీలతో దోపిడీ : జీ.వీ ఆంజనేయులు

● బొల్లాపల్లి మండలంలో టీడీపీ నేత బాదుడే బాదుడు

వినుకొండ (చైతన్యరథం) నవంబరు 07: అభివృద్ధి చేతగాని అసమర్ధ వైసిపి ప్రభుత్వం ప్రజలపై అధిక పన్నుల భారాన్ని మోపి దోచుకుంటుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు మండివడ్డారు. బొల్లాపల్లి మండలంలోని వెంకటరెడ్డిపురం తండా, జయంతి రామపురం గ్రామములో బాదుడే- బాదుడు ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జీ.వి ఆంజనేయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవానికి ఒక ఇల్లు కూడా ఇవ్వడం చేతగాని జగన్ రెడ్డి ప్రభుత్వం ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను అంటూ పన్నులు మోపటమే కాకుండా విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజల నుండి దోచుకుంటున్నారని విమర్శించారు. నిత్యవసరాలు ధరలు పెరిగి పేద ప్రజల జీవనం కష్టపరంగా మారితే నియంత్రించాల్సిన ప్రభుత్వం



మరింత చార్జీలు పన్నులు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. సమస్యలపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి అరాచక పాలన సాగిన్తున్నారని దుయ్యబడ్డారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి దుష్టపాలనకు ప్రజలు చరమగీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులకు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాదేది బాదుడే బాదుడుకు అనర్హం

● మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం) నవంబరు 07: నాదెండ్ల మండలంలోని, కనపర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ మేరకు జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. వైసీపీ పాలనలో పెరిగిన పన్నుల భారం నిత్యావసర సరుకుల ధరలు గురించి ప్రజలకు వివరించారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంట్ ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు పెంచడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామా ప్రజలు, ప్రత్తిపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా, వైసీపీ ప్రభుత్వం పెంచిన పన్నులపై మాజీ మంత్రివర్యులు, టిడిపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు గారు మండిపడ్డారు. సీఎం జగన్ మాటలు వింటుంటే గాలి పీల్చినా, వదిలినా పన్ను వేసేలా ఉన్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. 'కాదేది బాదుడే బాదుడుకు అనర్హం' అన్నట్టుగా వైసీపీ ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. సామాన్యుడిపై పన్నుల



పెంపు భారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు పెంచుకుంటూ పోతా అని వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే సంక్షేమ కార్యక్రమాలు అనుకున్నారు ప్రజలంతా, కానీ ఆయన అన్నది ప్రజలపై భారం పెంచడం అని ఇప్పుడు అర్ధమైంది ప్రజలందరికి. అడ్డగోలుగా పన్నులు పెంచి ప్రజల్ని జగన్ దోచుకుంటున్నారని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. కుడి చేత్తో పది రూపాయిలు ఇచ్చి ఎడమ చేత్తో వంద రూపాయలు కొట్టేసే విధానాలకు జగన్ ఇకనైనా స్వస్తి పలకాలని ప్రత్తిపాటి హితవు పలికారు. పన్నుల భారం తగ్గి సామాన్యులు బ్రతకాలంటే జగన్ ప్రభుత్వం పోయి చంద్రన్న ప్రభుత్వం రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# అక్రమ చేపల వేటను అరికట్టాలి : యాటగిరి రాంప్రసాద్



బద్వేలు (చైతన్యరథం) నవంబరు : సోమశిల బ్యాక్ వాటర్ నందు ప్రభుత్వం నిషేధించిన అలివి వలలతో జరుగుతున్న అక్రమ చేపల వేటను, ఫిష్ మాఫియా ఆగడాలను అరికట్టాలని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సోమశిల బ్యాక్ వాటర్ లోని బద్వేలు పరిధి గట్టుపల్లె, బ్రాహ్మణ పల్లె, రాజుపాలెం, అట్లూరు మండలంలోని మల్లినేపట్నం, ముత్తుకూరు, గొల్లపల్లె, ఆకుతోటపల్లె, నందలూరు మండలాలలో ఫిష్ మాఫియా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి నైపుణ్యం గల సముద్రపు వేటగాళ్లను 100లాది మందిని తీసుకొచ్చి అటవీ శాఖ పరిధిలో యధేచ్ఛగా గుడిసెలు వేసుకొని... ప్రభుత్వం నిషేధించిన దాదాపు 100 నుంచి 150 అలివి వలలతో అక్రమ చేపల వేట కొనసాగిస్తూ కోట్లాది రూపాయల మత్స్య సంపదను కడప, బద్వేలు కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి బద్వేలు, అట్లూరులలో దాడులు జరిపి అలివి వలలను సీజ్ చేయడంతో పాటు ఫిష్ మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భూపేష్‌రెడ్డికి అండగా ఉంటాం

● మైనార్టీ సోదరుల ఉద్ఘాటన



జమ్మలమడుగు (చైతన్యరథం) నవంబరు 07: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డికి అండగా ఉంటామని మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి కళాయగిరి ఖదీర్, జిల్లా కార్యదర్శులు రఫీ, సయ్యద్‌లు ముక్తకంఠంతో తెలిపారు. సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా స్థానిక నియోజకవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీ సభ్యులందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యల గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. 2024 ఎన్నికలలో భూపేష్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌కి భూపేష్ రెడ్డికి సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ దేవిగుడి నారాయణరెడ్డికి ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డికి జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మదర్సా హాఫీజ్ అబ్దుల్ రహమాన్, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నజీర్, మున్నా, మా భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పామర్రు (చైతన్యరథం) నవంబరు 07: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలపై అధిక భారాలు, పన్నుల బాదుడు వేస్తూ వ్రజల్ని వీక్కుతింటున్నారని అన్నారు. సోమవారం పామర్రు మండలం కొమరవోలు గ్రామంలో జరిగిన జరిగిన బాదుడే బాదుడు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వర్ల కుమార్ రాజా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మి దాస్, గంటయ్య, గ్రామ పార్టీ నాయకులు పెనుముడి లక్ష్మణరావు, పార్లమెంట్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి, పొట్లూరి రాజబాబు, వంగ సత్యనారాయణ, పొట్లూరి ఆంజనేయులు, కాకరల హరిబాబు, వల్లూరిపల్లి నాగేశ్వరరావు, మట్టా వెంకటేశ్వరరావు, తెలుగుయువత నాయకులు సందీప్, కోటే మనోజ్, మన్యం జేజి,స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ అక్రమాలపై ఇంటి ముట్టడి టీడీపీ పిలుపు



శ్రీ సత్యసాయి జిల్లా (చైతన్యరథం) నవంబరు 07: మడకశిర నియోజకవర్గం ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.మంజునాథ స్థానిక వైసిపి ఎమ్మెల్యే వలమనేరు తిప్పేస్వామి అవినీతి, అక్రమాలను ఎండగట్టాలని కోరుతూ ఈనెల 10వ తేదిన ఎస్సీసెల్ ఆధ్వర్యంలో తిప్పేస్వామి ఇంటికి ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగిందని టీడీపీ నేత గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. టీడీపీ ఇచ్చిన ఆందోళనను అడ్డుకోవాలని అధికార పార్టీ నేతలు కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. అరెస్టు అయిన పలువురిని గుండుమల తిప్పేస్వామి బెయిల్‌పై విడిపించారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన అర్ధరాత్రి సమయంలో కూడా తాను అండా ఉంటానని భరోసా, ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పలువు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కేసు సీబీఐకి అప్పగించాలి

● ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సప్తగిరి ప్రసాద్



చిత్తూరు (చైతన్యరథం) నవంబరు 07: చిత్తూరులో పట్టుబడ్డ డ్రగ్స్ కేసును సిబిఐ చేత విచారణ జరిపించాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. చిత్తూరు పట్టణంలో నిషేధిత డ్రగ్స్‌ని పట్టుకున్న పోలీసు అధికారుల్ని ఒక వైపు అభినందిస్తూనే మరో వైపు ఈ కేసులో పెద్ద తలకాయలు ఉండే అవకాశం ఉందని, ఇప్పుడు అరెస్టు అయిన వాళ్ళందరూ కేవలం డ్రగ్ సెల్లర్స్ మాత్రమే అయి ఉంటారని డ్రగ్స్‌ని చిత్తూరు పట్టణానికి పరిచయం చేయటం ఇది మొదటిసారి అని చెప్పడం దారుణమన్నారు. చిత్తూరు పట్టణంలో గుట్కా, పాన్ పరాగ్, పాన్ మసాలా, గంజాయి విచ్చలవిడిగా లభిస్తున్నాయని అయినా అధికారులు చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. చిత్తూరు పట్టణంలో ఇటువంటి డ్రగ్స్‌ని గతంలో ఎప్పుడూ కూడా పట్టుకున్నటువంటి దాఖలాలు లేవని, డ్రగ్స్ సంస్కృతి చిత్తూరులో పెద్దస్థాయిలో వ్యాప్తి చెందకుండానే డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని పిలుపునిచ్చారు. ఈ గంజాయి, గుట్కా పాన్ పరాగ, డ్రగ్స్ వలన విద్యార్థులు, యువత తమ బంగారు భవిష్యత్తుని పాడు చేసుకుని నేరస్తులుగా తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసుని సిబిఐకి అప్పచెప్పాలని ఈ మేరకు కేంద్ర హోంశాఖ కార్యదర్శికి లేఖ రాశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి. సురేంద్ర కుమార్, టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్ చౌదరి, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషాక్, టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్బందులకు గురిచేసిన వారి వివరాలు సేకరించండి : అచ్చెన్నాయుడు

● తెలుగుయువత నాయకులకు భరోసా



మంగళగిరి (చైతన్యరథం) నవంబరు 07: సిఐడి విభాగ తీరు పార్టీ కీలక నేతల నుండి యువజన నాయకుల వరకు మోపుతున్న అక్రమ కేసులు అప్రజా స్వామికమని, రానున్న రోజుల్లో ఇబ్బంది పెడుతున్న అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, ఇబ్బందులకు గురిచేసిన వారి వివరాలు సేకరించండి న్యాయపరంగా ఎదుర్కొందామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు తెలుగుయువత నాయకులు భరోసా కల్పించారు. ఇటీవల సిఐడి అక్రమ కేసులు వేధింపులకు గురైన సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మంగళగిరిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చం నాయుడుని కలిసి తాను పెట్టని పోస్టులను పెట్టినట్లుగా ఎడిటింగ్ చేసి సిఐడి మోపిన అక్రమ కేసుల గురించి సిఐడి విచారణ పేరుతో జరిగిన వ్యక్తిగత వివరాల సేకరణ మానసిక వేధింపులు తదితర వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చెంనాయుడు సాయిక్రిష్ణకు అండగా ఉంటామని అక్రమకేసులకు భయపడాల్సిన అవసరం లేదని రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి వైకాపా ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ పౌరుల ప్రాథమిక స్వేచ్ఛను పార్టీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు దగ్గరనుండి యువజన విద్యార్థులు మహిళలను సైతం వదలకుండా అక్రమ కేసులతో ఈ నియంత ప్రభుత్వం ఎక్కువ కాలం మనుగడ సాగించలేరని న్యాయస్థానాల ముందు అక్రమ కేసులు నిలపడవు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు యావత్ పౌర సమాజం కలసికట్టుగా కదలి రావాలని అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తున్న సిఐడి అధికారుల వివరాలు అన్ని సేకరించాలని సూచించారు.


ఎవరి కోసం
ఈ సలహాదారులు?
సలహాలకు సంతర్పణ
130 కోట్లు పైమాటే!
45 మందిపై మూడేళ్లలోనే 83 కోట్ల వ్యయం
క్యాబినెట్ ర్యాంక్, కారు, బంగ్లా, సిబ్బంది
నెలకు రూ.4 లక్షల జీతం దేనికి?
ఏ సలహాలు ఇచ్చారని,
వీరికి రూ.130 కోట్లు ఖర్చు చేసారు?